ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

మంగళవారం | 13 అక్టోబరు, 2026 | పేజీలు : 08

## చెట్టుకొమ్మ తొలగింపు

‘ప్రజాపక్షం’ వార్తకు స్పందించిన అధికారులు



ప్రజాపక్షం ఎఫెక్ట్

**ప్రజాపక్షం/కమలాపూర్:** కమలాపూర్ మండల అభివృద్ధి కార్యాలయం ఆవరణలో ప్రధాన రహదారి కి సమీపంలో ఉన్న ఒక వృక్షం యొక్క కొమ్మ విరిగి నేలకు వేలాడుతుంటే నెలలు గడుస్తున్న మండల అభివృద్ధి కార్యాలయంలోని అధికారులు పట్టించుకున్న పాపాన పోవడం లేదని కార్యాలయానికి వచ్చే మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆ చెట్టు కొమ్మ ఉండడం వల్ల ఐకెపి, అభివృద్ధి కార్యాలయం కు వెళ్ళే వాహనదారులకు, ప్రజలకు ఆ కొమ్మ వల్ల ఆటంకాలు జరుగుతున్నాయి. కొన్ని సందర్భాలలో గాయాలు అవుతున్నాయని, ఇప్పటికైనా అధికారులు పట్టించుకోని ఆ చెట్టు కొమ్మను తొలగించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. అనే వార్తకు స్పందించిన అధికారులు చెట్టుకొమ్మను తొలగించి, ఆ ప్రాంతాన్ని వినియోగించుకునేలా ఎంపిడివో, అధికారులు ఏర్పాటు చేశారు. దీంతో ప్రజాపక్షం పత్రికకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజావాణి అర్జీలు త్వరగా పరిష్కరించాలి

కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



**ప్రజాపక్షం/హనుమకొండ :** ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు అందించిన అర్జీలను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో హనుమకొండ, పరకాల ఆర్డీవో కార్యాలయాలు, జిల్లాలోని ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో సమస్యలపై ప్రజలు సమర్పించిన అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ... ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన అర్జీలను పెండింగ్ లో లేకుండా పరిష్కరించాలని సంబంధిత శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన ప్రతి అర్జీని త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 98అర్జీలను ప్రజలు అందజేయగా హనుమకొండ, పరకాల ఆర్డీవో కార్యాలయాల్లో 30 అర్జీలు, ఎంపీడీవో కార్యాలయాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 97 అర్జీలు ( మొత్తం 225) వచ్చాయి.ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రవి, స్థానిక సంస్థల జిల్లా ఇన్చార్జి అదనపు కలెక్టర్ శేషాద్రి, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్, డిఆర్డివో మేన శ్రీను, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలపై ప్రత్యేక చర్యలు



కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా మొత్తం 67 దరఖాస్తులు అందినట్లు తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఎంతో ఆశతో ప్రజావాణిని ఆశ్రయిస్తున్నందున, వారి అర్జీల పట్ల అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రజావాణిలో స్వీకరించిన ప్రతి అర్జీని వెంటనే సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేశామని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ముఖ్యంగా, అర్జీల పరిష్కారంలో ఎలాంటి జాప్యం లేకుండా వారంలోగా చర్యలు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అర్జీలపై తీసుకున్న చర్యలు, పరిష్కార పురోగతికి సంబంధించిన వివరాలను తప్పనిసరిగా సంబంధిత పోర్టల్లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. ప్రజావాణికి వచ్చే ప్రతి అర్జీకి అత్యంత ప్రాధాన్యతనివ్వాలని, అర్జీల పరిష్కారంలో జాప్యం చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ హరికృష్ణతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పదేళ్ల పండుగలో భాగస్వామ్యమై జిల్లా స్ఫూర్తిని చాటారు

పదేళ్ల పండుగ విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు

మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు



**ప్రజాపక్షం/సిద్దిపేట:** సిద్దిపేట జిల్లా పదేళ్ల పండుగ పది తరాలకు గుర్తు ఉండేలా జరిగిందని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు సంతోషం వ్యక్తం చేశారు. ముగింపు సభ అద్భుతం గా జరిగిందని సభ కు తరలివచ్చిన ప్రజానీకానికి కృషి చేసిన పార్టీ నాయకులకు కార్యకర్తలకు హరీష్ రావు కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా ఏర్పాటు జరిగి పదేళ్లు అయిన సందర్భంగా జిల్లా పండుగ చేద్దామని నిర్ణయం తీసుకున్నప్పటి నుండి నిన్న ముగింపు సభ అయ్యేంత వరకు ఎన్నో కార్యక్రమాలు ఎంతో మంది వివిధ రూపాల్లో చేశారని, ఎవరికీ వారు స్వచ్ఛందంగా నిర్వహించారని చెప్పారు. సన్నాహక సమావేశం లో ఎంతో మంది తమ సలహాలు సూచనలు ఇచ్చారని వారి అభిప్రాయాలు స్వీకరించి మూడు రోజుల కార్యక్రమం ఘనంగా నిర్వహించామని చెప్పారు. ఈ కార్యక్రమం లో భాగస్వామ్యం అయిన కవులు, కళాకారులు, జర్నలిస్టులు, వైద్యులు, లాయర్లు, ప్రజాసంఘాలు, వ్యాపారులు, విద్యావేత్తలు, రిటైర్డ్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ప్రొఫెసర్లు తదితర సంఘాల ప్రతినిధులకు హరీష్ రావు ధన్యవాదాలు తెలిపారు. పదేళ్ల పండుగను మూడు గత వారం రోజుల నుండి పత్రిక ప్రకటనలు, ప్రత్యేక కథనాలు ప్రచురించి యూట్యూబ్ ఛానల్స్ ద్వారా సిద్దిపేట ఖ్యాతి ని ప్రపంచం స్థాయి లో తెలియజేశారని, అదేవిదంగా సోషల్ మీడియా లో ఎవరికీ వారు స్వచ్ఛందంగ సిద్దిపేట జిల్లా పండుగ స్ఫూర్తి ని చాటి చెప్పారని ఈ సందర్భంగా వారికి నా హృదయపూర్వక ధన్యవాదములని చెప్పారు. ఈ స్ఫూర్తి సిద్దిపేట జిల్లా అభివృద్ధి లో నిరంతరం కొనసాగాలని ఆకాంక్షించారు.

## అడ్వకేట్ సల్మాన్ రాజ్ మృతికి బార్ అసోసియేషన్ సంతాపం

**ప్రజాపక్షం/జనగామ:** జనగామ కోర్టు న్యాయవాది సల్మాన్ రాజ్ గుండెపోటుతో మృతిచెందడంతో సోమవారం న్యాయవాధులు బహిష్కరించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బండా దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సబ్ కోర్టులో సంతాప సభ నిర్వహించారు. న్యాయమూర్తులు శంకరీ శ్రీదేవి, శేష పాల్గొని రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం బార్ రూమ్‌లో సల్మాన్ రాజ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన మృతి న్యాయవాద వర్గానికి తీరనిలోటని పలువురు పేర్కొన్నారు.

## ప్రజల చేతిలో వజ్రాయుధం ఆర్టీఐ

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** సమాచార హక్కు చట్టం 2005 దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద వేడుకలు నిర్వహించారు. జాతీయ అధ్యక్షులు జంగిడి శ్రీనివాస్, రాష్ట్ర అధ్యక్షులు ఎలిగండ్ల వెంకటేష్ ఆదేశాల మేరకు జిల్లా అద్యక్షులు జావీద్ ఖాన్ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. అనంతరం వారు ఆట్లాడుతూ ప్రభుత్వ పాలనలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంపొందించడంలో సమాచార హక్కు చట్టం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఈ చట్టం ప్రజల చేతిలో వజ్రాయుదమని, ప్రతి పైరుడు దీనిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ సతీష్ పాల్గొన్నారు.

## వ్యాపార రంగంలో అభివృద్ధి చెందాలి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** వ్యాపార రంగంలో దినదిన అభివృద్ధి చెంది మరింత పురోగతి సాధించాలని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ ఝాన్సిరెడ్డి అన్నారు. మండలంలోని గూడూరు గ్రామంలో ఎన్ షాపింగ్ మాల్‌ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు వ్యాపార సంస్థలు అందుబాటులోకి రావడం అభినందనీయమన్నారరు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్వరూప, పుల్లయ్య, ఏఎంసీ చైర్మన్ మంజుల భాస్కర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు ఐలయ్య, ఉప సర్పంచ్ కళ్యాణ్, నాయకులు రాఘరావు, దేవేందర్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## అసత్యపు ఆరోపణలు చేస్తే ఊరుకోం

**ప్రజాపక్షం/మంగపేట:** ములుగు జిల్లా మంగపేట మండలంలో ఆదివాసి హక్కుల పోరాట సమితి (తుడుందె) ఆధ్వర్యంలో సోమవారం అత్యవసర సమావేశం నిర్వహించారు. మండల అధ్యక్షుడు పూనెం ప్రశాంత్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి తుడుందెబ్బ ములుగు జిల్లా అధ్యక్షులు నల్లెబోయిన లక్ష్మణ్ దొర, విద్యార్థి సంఘం (ఏఎస్‌యూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు కబ్బాక లక్ష్మణ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఆదివారం జరిగిన ఆదివాసి నాయకపోడు సేవా సంఘం మండల సమావేశంలో చాద మల్లయ్యపై జరిగిన దాడి ఘటనపై వచ్చిన ఆరోపణలు పూర్తిగా అసత్యమని మండిపడ్డారు. ఈ సమావేశంలో డివిజన్ అధ్యక్షులు పోదెం నాగేశ్వరరావు, తుడుందెబ్బ జిల్లా మీడియా ఇంచార్జి ఎట్టి సారయ్య, మండల కార్యదర్శి ఈసాల భాగ్యరాజ్, కొమరం బాలయ్య, ములుగు జిల్లా మార్కెట్ డైరెక్టర్ కొమరం నాగేశ్వర్ రావు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన భారీ 'అబ్ స్ట్రాక్ట్ ఆర్ట్ ఫెస్టివల్

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ కిషన్ పురలోని మాస్టర్ జీ స్కూల్ ఆవరణలో నిర్వహించిన భారీ 'మాస్సివ్ అబ్ స్ట్రాక్ట్ ఆర్ట్ ఫెస్టివల్' విపరీతమైన ప్రజాదరణతో అత్యంత వైభవంగా ముగిసింది. సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ, హెల్పింగ్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ వినూత్న కళా ఉత్సవాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఫెస్టివల్‌లో నర్సరీ నుండి 10వ తరగతి వరకు చదువుతున్న సుమారు 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఎలాంటి ముందస్తు డ్రాయింగ్ నైపుణ్యాలు లేకపోయిన్నా, కేవలం తమకున్న కళాభిమానం, సృజనాత్మకతతో 100 మంది పిల్లలు.. ఒకే పెద్ద కాన్వాస్ అనే అద్భుతమైన కాన్సెప్ట్‌తో కేవలం 1 గంటలో ఒక భారీ అబ్ స్ట్రాక్ట్ ఆర్ట్ అద్భుతాన్ని ఆవిష్కరించి సరికొత్త రికార్డు సృష్టించారు.కార్యక్రమంలో పాల్గొన్న పిల్లలందరికీ ఆర్గనైజర్స్ ఉచితంగా కలర్స్, డ్రాయింగ్ చార్ట్స్ అందించారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ డాక్టర్ సాగంటి మంజుల మాట్లాడుతూ.. పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకే ఈ భారీ ఈవెంట్‌ను నిర్వహించామన్నారు. 100 మంది చిన్నారులు కలిసి కేవలం ఒక గంటలోనే ఇంత పెద్ద కాన్వాస్‌పై ఒక



అద్భుతమైన అబ్ స్ట్రాక్ట్ పెయింటింగ్‌ను సృష్టించడం నిజంగా ఒక అద్భుతం అని, ఈ ఈవెంట్‌ను ఇంతటి గ్రాండ్ సక్సెస్ చేసినందుకు విద్యార్థులకు, తల్లిదండ్రులకు, స్కూల్ యాజమాన్యానికి తన హృదయపూర్వక కృతజ్ఞతలు అని తెలిపారు.కార్యక్రమం ముగింపులో పాల్గొన్న చిన్నారులందరికీ వారి ప్రతిభను అభినందిస్తూ 'మెగా ఆర్టిస్ట్ సర్టిఫికేట్', మెడల్స్ అందజేశారు. ఈ ప్రదర్శనకు హాజరైన పలువురు ప్రముఖులు, విద్యావేత్తలు చిన్నారుల ప్రతిభను, నిర్వాహకుల వినూత్న ఆలోచనను ఎంతగానో ప్రశంసించారు.

## నర్సయ్యను సత్కరించిన ఎమ్మెల్సీ బండా ప్రకాష్

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** జిల్లాకు చెందిన మాడ నర్సయ్యను ఎమ్మెల్సీ బండా ప్రకాష్ సత్కరించారు. హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో 'సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ' ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) ఆవిర్భావ దినోత్సవ సదస్సు



ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ శాసనమండలి డిప్యూటీ చైర్మన్, ఎమ్మెల్సీ డాక్టర్ బండ ప్రకాష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టంపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి కృషి చేస్తున్న హనుమకొండ జిల్లా కన్వీనర్ మాడ నరసయ్యను ఎమ్మెల్సీ బండ ప్రకాష్ శాలువా కప్పి, జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానించారు. సమాజంలో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించడంలో ఆర్టీఐ కార్యకర్తల పాత్ర ఎంతో కీలకమని, క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని ఈ సందర్భంగా బండా ప్రకాష్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జాతీయ చైర్మన్ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు ముదిరాజ్ సహా వివిధ రాష్ట్రాలు, జిల్లాల ప్రతినిధులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. సన్మానం అందుకున్న మాడ నర్సయ్యా కు పలువురు అభినందనలు తెలిపారు.

## రఘునాథపల్లి ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన మోదుగు భరత్

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** రఘునాథపల్లి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ గా మోదుగు భరత్ సోమవారం బాధ్యతలు చేపట్టారు.గతంలో ఇక్కడ పనిచేసిన ఎస్ఐ నరేష్ యాదవ్ వేలేరుకు బదిలీ కాగా జనగామలో పనిచేసిన ఎస్సై భరత్ రఘునాథపల్లికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ,



మండలం లో శాంతి భద్రతల పరిరక్షణ కొరకు కృషి చేస్తానని అయన అన్నారు. ప్రజలు తమ సమస్య లపై నేరుగా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణకు ఎవరైనా విగ్రహం కలిగించిన, అలాంటి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## కోట్ల విలువైన ప్రభుత్వ భూమి కబ్జా

**ప్రజాపక్షం/నర్సాపూర్:** నర్సాపూర్ మండల పరిధిలోని నత్నాయపల్లి గ్రామంలో భారీ భూ కుంభకోణం వెలుగులోకి వచ్చింది. ప్రభుత్వ భూమిని కబ్జా చేసి, సర్వే నంబర్లతో మాయాజాలం చేస్తూ ఎకరాలకు ఎకరాలు అమ్ముకుంటున్నరని పలువురు ఆరోపిస్తున్నారు. గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 119/1 లో సుమారు 3 నుంచి 4 ఎకరాల ప్రభుత్వ భూమి ప్రస్తుతం కబ్జాకు గురైందని తెలిసింది. హైదరాబాద్ కు చెందిన కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఇక్కడ ముందుగా పట్టా భూములను కొనుగోలు చేశారని. ఆ పట్టా భూమికి ఆనుకొని ఉన్న ఈ ప్రభుత్వ భూమిని కూడా తమదే అన్నట్లుగా చుట్టూ సిమెంట్ పలకలు (ఫన్సింగ్) వేసి ఆక్రమించుకున్నారని పలువురు ఆరోపించారు. అమాయక కొనుగోలుదారులు వచ్చినప్పుడు పక్కనున్న పట్టా సర్వే నంబర్ డాక్యుమెంట్లు చూపిస్తూ, స్థలం మాత్రం సర్వే నం. 119/1 లోని ప్రభుత్వ భూమిని చూపించి అమ్మకాలు సాగిస్తున్నారని. రెవెన్యూ రికార్డుల్లో ఒక సర్వే నంబర్, క్షేత్రంలో మరో సర్వే నంబర్ అన్నమాట. దీంతో కొనుగోలు చేసిన వారు తాము పట్టా భూమి కొన్నామనుకుంటున్నారు, కానీ వాస్తవానికి అది ప్రభుత్వ భూమి అని పలువురు అంటున్నారు.

**కోట్లలో ప్రభుత్వ ఖజానాకు గండి:** ప్రస్తుతం నాత్నాయిపల్లి పరిసరాల్లో ఎకరం భూమి విలువ లక్షల్లో నుంచి కోట్లకు చేరింది. నర్సాపూర్ హైదరాబాద్ హైవేకు దగ్గరగా ఉండటంతో ఈ భూములకు భారీ డిమాండ్ ఉంది. దీనినే ఆసరాగా చేసుకుని రియల్ ఎస్టేట్ వ్యాపారులు సుమారు 3, నుంచి 4 ఎకరాల ప్రభుత్వ భూమిని అమ్మి సొమ్ము చేసుకోవాలని చూస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామానికి చెందిన ప్రభుత్వ భూమినీ కొందరు పలకలు వేసి ఎవరినీ రానివ్వకుండా పట్టా భూమి పేరు చెప్పి మోసం చేస్తున్నారుఅని గ్రామస్తులు వాపోతున్నారు. వెంటనే రెవెన్యూ అధికారులు స్పందించి నాత్నాయిపల్లిలోని సర్వే నం. 119/1 ను క్షేత్రస్థాయిలో సర్వే చేయించాలి. ప్రభుత్వ భూమికి వేసిన అక్రమ ఫన్సింగ్ ను తొలగించి, ప్రభుత్వ భూమి బోర్డు వేయాలి. కబ్జాకు పాల్పడిన వారిపై, దానికి సహకరించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ భూముల పరిరక్షణకు ప్రభుత్వం కఠిన చట్టాలు తెచ్చినా, క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదనడానికి ఈ ఘటనే నిదర్శనం. జిల్లా అధికారులు జోక్యం చేసుకుని విచారణకు ఆదేశించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**భూములపై విచారణ చేపడుతాం: తహాసిల్దార్ శ్రీనివాస్**
నర్సాపూర్ మండల పరిధిలోని నత్నాయపల్లి గ్రామ శివారులో ని సర్వే నంబర్119/1 లో ని ప్రభుత్వ భూమి కబ్జాకు గురైనట్లు ఇప్పటివరకు తను దృష్టికి రాలేదు, వెంటనే ఆ భూములపై విచారణ చేపట్టి ప్రభుత్వ భూమి అని తేలితే ఆ భూములను స్వాధీన పరచుకుని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ శ్రీనివాస్ వివరణ ఇచ్చాడు.

## జనగామలో శిశు గృహంలో 6 పోస్టుల భర్తీ

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** జనగామ బాలికల ప్రభుత్వ శిశు గృహంలో మిషన్ వాత్సల్య పథకం కింద ఆరు పోస్టుల భర్తీకి మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. కౌన్సిలర్, చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్, స్టోర్ కీపర్ కమ్ అకౌంటెంట్, పారామెడికల్ సిబ్బంది, అటెండర్, సేవిక పోస్టులను ఔట్ సోర్సింగ్ విధానంలో భర్తీ చేయనున్నారు. ఈనెల 13 నుంచి 15వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు ఐడీఓసీలో దరఖాస్తులు స్వీకరిస్తారు. ఈ నెల 17న రాత, మౌఖిక పరీక్షలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. పూర్తి వివరాలకు జనగాన్.తెలంగాణ.గౌ.ఇన్ వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు.

## చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ దిష్టిబొమ్మ దగ్ధం




**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామాను డిమాండ్ చేస్తూ సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ సిఐటియు హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం హనుమకొండలోని అంబేద్కర్ సెంటర్లో ఆయన దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ కేంద్ర చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్వర్ కుమార్ ఎస్ ఐ ఆర్ పేరుతో దేశంలో 13 కోట్ల ఓట్లను తొలగించేందుకు కుట్ర పన్నుతున్నాడని ఫామ్ సిక్స్ లో మార్పులు వద్దని ఇతర ఇద్దరు ఎలక్షన్ కమిషనర్లు చెప్పిన వారి మాట వినకుండా తన సొంత నిర్ణయంతో బిజెపికి అనుకూలంగా ఈ దేశంలో సర్ పేరుతో కుట్రలు చేస్తున్నాడని ఆయన విమర్శించారు. రాజ్యాంగ కల్పించిన ఓటు హక్కును తొలగించేందుకు రాజ్యాంగ వ్యవస్థలను భ్రష్టు పట్టిస్తూ ఆ పదవికి మచ్చ తీర్చే జ్ఞానేశ్వర్ కుమార్ ఒక్క క్షణం కూడా ఆ పదవిలో ఉండడానికి అర్హత లేదని ఆయన తక్షణమే రాజీనామా చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి బొట్ల చక్రపాణి, జిల్లా నాయకులు బరుపట్ల మహేష్, మున్నంగి రఘు, విజయ, సుజాత, ఎల్లమ్మ,మొగిలి, సమ్మయ్య పి రవి లతో పాటు కార్మికులు పాల్గొన్నారు.

## వేలేరు ఎస్ఐ గాబాధ్యతలు చేపట్టిన నరేష్

**ప్రజాపక్షం/వేలేరు :** స్టేషన్ ఘన్ పూర్ నియోజవర్గంలోని రఘునాథపల్లిలో పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించి బదిలీపై వేలేరు పోలీస్ స్టేషన్‌కు నూతనంగా వచ్చిన ఎస్ ఐ నరేష్ సోమవారం




బాద్యతలు స్వీకరించగా వేలేరు పోలీస్ స్టేషన్‌లో గతరెండు సంవత్సరాలుగా విధులు నిర్వహించిన ఎస్ ఎ సురేష్ బదిలీపై వరంగల్ పోలీస్ కమీషనరేట్ విఆర్ కు బదిలీ అయ్యారు.ఈసంధర్భంగా ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతలకు విఘాతం కల్పిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతోందని అన్నారు.

## బచ్చన్నపేట బస్టాండ్‌లో సెల్‌ఫోన్ల చోరీ... మైనర్ పట్టివేత

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** బచ్చన్నపేట బస్టాండ్‌లో రద్దీని ఆసరాగా చేసుకుని సెల్‌ఫోన్ల చోరీలకు పాల్పడుతున్న జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన ఓ మైనర్‌ను బచ్చన్నపేట పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతనిఇ వద్ద నుంచి సుమారు రూ.1.20లక్షల విలువైన ఆరు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా కదలికలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. మైనర్‌ను అదుపులోకి తీసుకుని, సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకోవడంలో ప్రతిభ కనబరిచిన కానిస్టేబుళ్లు మక్బూల్, తిరుపతి నాయక్‌లను ఏసీపీ భీమ్ శర్మ, సీఐ దేవేందర్ ప్రత్యేకంగా అభినందించారు.

## వినియోగదారుల ఆరోగ్యమే ప్రథమ ప్రాధాన్యం

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి :** నాణ్యమైన బియ్యంతో పాటు పురుగుమందుల అవశేషాలు నిర్ణీత పరిమితుల్లో ఉండే సురక్షితమైన బియ్యాన్ని వినియోగదారులకు అందించడమే తమ లక్ష్యమని ముల్కనూర్ సహకార సంఘం అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి అన్నారు. ముల్కనూర్ సహకార సంఘం, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో వరి సాగులో పురుగుమందుల అవశేషాల నియంత్రణ (ఎంఆర్ఎల్) పై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సులో వరి ప్రధాన శాస్త్రవేత్త డా. వై. చంద్రమోహన్ పాల్గొని చీడపీడల నివారణ, పురుగుమందుల సురక్షిత వినియోగం, కోతకు ముందు పాటించాల్సిన నిరీక్షణ కాలంపై రైతులకు అవగాహన కల్పించారు. మార్కెట్ అవసరాలను ముందే గుర్తించి రైతులకు శిక్షణ ఇస్తున్న ముల్కనూర్ సంఘాన్ని ఆయన అభినందించ్చారు.ఈ సందర్భంగా ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ రైతు కేవలం పంట పండించేవాడిగానే కాకుండా సమాజానికి ఆరోగ్యాన్ని అందించే అన్నదాతగా ఎదగాలి. రైతుకు గిట్టుబాటు ధర, ్వినియోగదారుడికి నాణ్యమైన ఆహారం అందాలి అని అన్నారు.కార్యక్రమంలో జనరల్ మేనేజర్ ఎం. రాంరెడ్డి, ఏజీఎం సతీష్, వ్యవసాయ అధికారులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## బిట్స్ పాఠశాల చైర్మన్‌పై క్రిమినల్ కేసులు పెట్టాలి

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** భూపాలపల్లి పట్టణంలోని మహేశ్వర ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ బిట్స్ పాఠశాల అధినేత పై క్రిమినల్ కేసులు పెట్టాలని గ్రీవెన్స్ సెల్‌లో సమాచార హక్కు చట్టం కార్యకర్త కుసుమ రామకృష్ణ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్బంగా రామకృష్ణ మాట్లాడుతూ భూపాలపల్లి పట్టణంలో చాలా సంవత్సరాలనుండి మూతపడిన శాంతినికేతన్ విద్యాలయం ను రెన్యువల్, షిఫ్టింగ్ చేయు సమయం లో తప్పుడు డాక్యుమెట్స్ పెట్టి షిఫ్టింగ్ చేయడం జరిగింది. ఈ విషయమై కుసుమ రామకృష్ణ శాంతినికేతన్ కి సంబందించిన పూర్తి ఫైల్ డీటెయిల్స్ సమాచార హక్కు చట్టం కింద అడుగగా శాంతినికేతన్ గుర్తింపు ను రద్దు చేసుకొని బిట్స్ పేరుమీద కొత్త ఫైల్ వేసి ఓపెనింగ్ పర్మిషన్ తీసుకోవడం జరిగింది. అలాగే శాంతినికేతాన్ పాఠశాలకు సంబందించిన యూ డైజ్ లో ఉన్నా విద్యార్థుల లకు సంబందించిన అడ్మిషన్లు భూపాలపల్లి బిట్స్ పాఠశాలలో నమోదు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ విధంగా ప్రభుత్వాన్ని మోసం చేసిన బిట్స్ విద్యాసంస్థల చైర్మన్ పై క్రిమినల్ కేసులు పెట్టడం తో పాటు మహేశ్వర ఎడ్యుకేషనల్ సోసైటీ పేరుమీద ఉన్నా బిట్స్ విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలని రామకృష్ణ జిల్లా కలెక్టర్ కి విజ్ఞప్తి చేశారు.

## రేవంత్ రెడ్డి సత్తా ఏంటో... కౌశిక్ రెడ్డికి తెలుసు

**ప్రజాపక్షం/కమలాపూర్:** ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారెంటీలలో 80 శాతం పూర్తి చేసిందని, అతి త్వరలో ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంలో రేవంత్ రెడ్డి సత్తా ఏంటో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి బాగా తెలుసు అని కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ తవుటం ఝాన్సీ రాణి రవీందర్ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఆడబిడ్డలకు కానుకగా ఇస్తున్న కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను విషయమని, క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నా కూడాన సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఆపకుండా సత్వరమే మంజూరి చేస్తున్నందుకు మన సిఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు,పాల్గొన్నారు.

## ఆశాల జిల్లా సదస్సును జయప్రదం చేయాలి



**ప్రజాపక్షం/ నర్సంపేట :** ఆశ కార్యకర్తలకు ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నేడు వరంగల్ జిల్లా కేంద్రంలో రాజరాజేశ్వర గార్డెన్ లో జరిగే సమ్మె సన్నహాక జిల్లా సదస్సును జయప్రదం చేయాలని బిఆర్‌టియూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ పిపి యూనిట్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆశా వర్కర్ కి రూ.18 వేల రూపాయల ఫిక్స్ వేతనంతో పాటు ఉద్యోగ భద్రత, ప్రమాద బీమా కల్పిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి మూడు సంవత్సరాలు గడిచిన ఏ ఒక్క హామీ నెరవేరలేదని ఆశాలు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 11న ముఖ్యమంత్రి నియోజకవర్గం కొడంగల్ లో వికారాబాద్ జిల్లా ఆశాల సమ్మె సన్నహాక సమావేశాన్ని ఏర్పాటు ఉపయోగించి ఎక్కడికి అక్కడ ఆశలను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో సమావేశాలు నిర్వహించుకున్న నిరసనలు తెలిపిన నిర్బంధాలు చేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని అన్నారు. నేడు జరిగే సమావేశానికి ముఖ్య అతిథులుగా ఆశల యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు రావుల సంతోష, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారి మంజుల, వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నన్నపనేని నరేందర్ హాజరవుతున్నారని జిల్లాలో ఉన్న ఆశాలందరూ ఈ సమావేశంలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పిపి యూనిట్ అధ్యక్షురాలు సంధ్య, కార్యదర్శి భారతి, జమున, రమ, జ్యోతి, స్వరూప పాల్గొన్నారు.

## పశువులను రోడ్లపై వదలరాదు

### యజమానులకు మున్సిపల్ కమిషనర్ హెచ్చరిక



**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేట పట్టణంలో పశువులను రోడ్లపై వదలరాదని, రోడ్లపై పశువులను వదిలితే యాజమానులపై చర్యలు తీసుకుంటామని నర్సంపేట మున్సిపల్ కమీషనర్ కాట భాస్కర్ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 10న ఎంగిలిపూల బతుకమ్మ పండుగ సందర్భంగా బతుకమ్మ ఆడే ఒక్క ప్రదేశంలోకి ఒక ఎద్దు ప్రవేశించి, ప్రజలపైకి రావడంతో ఇద్దరు వ్యక్తులు గాయపడిన సంఘటన చోటుచేసుకుంది. ఈ సంఘటనను దృష్టిలో ఉంచుకొని, నర్సంపేట పట్టణంలోని పశువుల యజమానులు తమ పశువులను బహిరంగ ప్రదేశాల్లో, రోడ్లపై స్వేచ్ఛగా తిరగనీయకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, పశువులు రోడ్లపై తిరగడం వల్ల వాహన ప్రమాదాలు జరిగే అవకాశం ఉండటమే కాకుండా, ప్రజల ప్రాణాలకు కూడా ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని, కావున పశువుల యజమానులందరూ తమ పశువులను తమ సొంత స్థలాల్లో లేదా తగిన రక్షణ కలిగిన ప్రదేశాల్లో మాత్రమే ఉంచుకోవాలన్నారు. ఈ నిబంధనలను ఉల్లంఘించి పశువులను రోడ్లపై వదిలిన యజమానులపై నర్సంపేట మున్సిపాలిటీ తరపున రూ. 5వేల జరిమానా విధించడంతో పాటు, నిబంధనల ప్రకారం సంబంధిత పశువులను గోశాలకు తరలించేందుకు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పట్టణ ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని పశువుల మున్సిపాలిటీకి సహకరించాలని కోరారు.

## అసంపూర్ణంగా సిసి రోడ్ల నిర్మాణం...

### అధికారుల నిర్లక్ష్యంపై ప్రజావాణిలో సర్పంచ్ ఫిర్యాదు




**ప్రజాపక్షం/సంగెం :** మండలం ఆశాలపల్లి గ్రామంలో సీసీ రోడ్లు, సైడ్ డ్రెయిన్ల నిర్మాణం అసంపూర్ణంగా వదిలేయడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆశాలపల్లి క్రాస్ రోడ్డు నుండి రామచంద్రపురం గ్రామం వరకు మంజూరైన సీసీ రోడ్డు, సైడ్ డ్రెయిన్ పనులను మధ్యలోనే నిలిపివేశారు. ఈ సమస్యపై పలుమార్లు ఏఈ, డీఈ గార్లను అడిగినా వారు కనీసం స్పందించడం లేదని, పై పనులకు సంబంధించిన ఎస్టిమేషన్ కాపీలను సైతం ఇవ్వడం లేదని ఆశాలపల్లి సర్పంచ్ శ్రీమతి కొంగర మల్లమ్మ అధికారుల తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సోమవారం సంగెం మండల కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో నోడల్ అధికారికి సర్పంచ్ ఈ మేరకు రాతపూర్వక ఫిర్యాదు అందజేశారు. సీసీ రోడ్డు పనులు పూర్తి కాకపోవడం, సైడ్ డ్రెయిన్లు లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నారు. అలాగే, నిర్మించిన సీసీ రోడ్డుకు ఇరువైపులా కనీసం మొరం కూడా పోయలేదని, దీని వల్ల రోడ్డు త్వరగా దెబ్బతినే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అసంపూర్ణంగా ఉన్న సైడ్ డ్రెయిన్, సీసీఎస్టిమేషన్ కాపీలను తమకు ఇప్పించాలని ఆమె అధికారులను కోరారు. సర్పంచ్ ఫిర్యాదును స్వీకరించిన అధికారులు, వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ ఏఈకి ఆదేశాలు జారీ చేసినట్లు పత్రం ద్వారా తెలుస్తోంది.

## పోగు అశోక్‌కు ‘టీచర్ ఎక్సలెన్సీ’ పురస్కారం




**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** పుస్తక జ్ఞానంతో పాటు విద్యార్థుల్లో నైతిక, మానసిక వికాసాన్ని పెంపొందిస్తూ వారి బంగారు భవితకు బాటలు వేస్తున్న వరంగల్ కరీమాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు, ప్రముఖ సైకాలజిస్ట్ పోగు అశోక్ ప్రతిష్టాత్మక ‘టీచర్ ఎక్సలెన్సీ అవార్డు’ను అందుకున్నారు. విద్యాబోధనతో పాటు సమాజ శ్రేయస్సుకు ఆయన అందిస్తున్న విశేష సేవలకు గుర్తింపుగా శారద ఎడ్యుకేషనల్ సొసైటీ ఈ గౌరవాన్ని ప్రకటించింది. హైదరాబాద్‌లోని స్టేట్ మ్యూజియం మహావీర్ ఆడిటోరియంలో ఆదివారం అట్టహాసంగా జరిగిన అవార్డుల ప్రదానోత్సవంలో తెలంగాణ ఉన్నత వైస్ చైర్మన్ ఇటిక్యాల పురుషోత్తం చేతుల మీదుగా అశోక్ ఈ అవార్డును స్వీకరించారు.

**తరగతి గది దాటి.. సమాజం వైపు..**

కేవలం తరగతి గదికే పరిమితం కాకుండా, ఒక బాధ్యతాయుతమైన సైకాలజిస్ట్‌గా ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా అశోక్ తన సేవలను విస్తరించారు. పరీక్షల సమయంలో విద్యార్థులను వేధించే భయం, మానసిక ఒత్తిడిని దూరం చేసేందుకు గడపగడపకూ వెళ్లి ఉచిత కౌన్సిలింగ్, మోటివేషనల్ తరగతులు నిర్వహిస్తూ వేలాది మంది విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పాదుకొల్పుతున్నారు. మరోవైపు, విద్యారంగ సమస్యలు, సామాజిక ఒకవైపు ఆదర్శ ఉపాధ్యాయుడిగా, మరోవైపు మానసిక విశ్లేషకుడిగా, జిల్లా సైన్స్ అధికారి సురేష్ బాబు, మండల విద్యాశాఖాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, తోటి ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేకంగా అభినందించారు.

## రెండవ రోజు గాయత్రి మాత అలంకరణలో అమ్మవారు



**ప్రజాపక్షం/ వరంగల్ :** వరంగల్ పట్టణం నర్సంపేట రోడ్డులోని శ్రీ కనకదుర్గ దేవాలయంలో రెండవరోజు గాయత్రి మాత అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చిందిచండీ హోమంలో వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్ దంపతులు పాల్గొన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని నర్సంపేట్ రోడ్ లోని శ్రీ కనకదుర్గ దేవాలయంలో దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా రెండవ రోజు గాయత్రి మాత అలంకరణలో భక్తులకు దర్శనమివ్వగా వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్ దంపతులు చండీ హోమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీసాల ప్రకాష్ మాట్లాడుతూ లోక కళ్యాణం కోసం చుట్టుపక్కల ప్రజలందరూ సుఖ సంతోషాలతో విరాజిల్లి బాగుండాలని, కోరిన కోరికలు తీర్చాలని అమ్మవారిని అన్నారు.ఈ చండీ హోమ ంలో ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## ఎల్‌నినో ప్రభావంపై సిఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్



**ప్రజాపక్షం/కమలాపూర్:** ఎల్‌నినో ప్రభావంతో రబీ 2026–27 సీజన్ లో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వ్యవసాయ, అనుబంధ శాఖలకు నిర్వహించిన ప్రత్యేక వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో భాగంగా గూడూరు రైతు వేదికలో వివిధ శాఖల అధికారులు పాల్గొని, సిఎం రేవంత్ రెడ్డి, సిఎస్ సంజయ్ జజు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, శాస్త్రవేత్తల యొక్క సూచనలు రైతులకు అందించాలని ఈ ప్రోగ్రాం ద్వారా సంబంధించిన అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా మండల ప్రత్యేక అధికారి బి. సత్యవతి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఝాన్సీ రాణి రవీందర్, ఎమ్మార్వో సురేష్ కుమార్, ఎంపిడివో బాబు, వెటర్నరీ డాక్టర్స్ స్రవంతి, ప్లవన్, విక్రమ్, వెటర్నరి అసిస్టెంట్లు, మండల వ్యవసాయ అధికారి బి. వేణు, ఏఈవో లు ప్రశాంత్, రహీం పాషా, తిరుపతి, ప్రతాప్, జయ ప్రకాష్ రెడ్డి, వివిధ గ్రామాల నుంచి రైతులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ జిల్లాలో ప్రైవేట్ హాస్పిటల్ లో పనిచేస్తున్న కార్మికులకు జీవో నెంబర్ 6 ప్రకారంగా కనీస వేతనాలు ఇవ్వాలని సిరి స్పెషాలిటీ ఆసుపత్రిలో పనిచేసిన 24 మంది కార్మికులకు మూడు నెలల పెండింగ్ జీతాలు తక్షణమే చెల్లించాలని ప్రైవేట్ హాస్పిటల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బొట్ల చక్రపాణి డిమాండ్ చేశారు.సోమవారం జిల్లా కలెక్టర్ ను కలిసి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ సిరి స్పెషాలిటీ హాస్పిటల్ యజమాన్యం ఇద్దరు వ్యక్తులకు లీజుకు ఇచ్చారు.అలాగే జిల్లాలో వివిధ హాస్పిటల్ లో పనిచేస్తున్న కార్మికులకు జీవో నెంబర్ 6 ప్రకారంగా 16 వేల నుండి 20వేల వివిధ క్యాడర్ల కార్మికులకు వేతనాలు ఇవ్వాల్సి ఉండగా అతి తక్కువగా 8 నుండి 11 వేల రూపాయలు మాత్రమే హాస్పటల్ యాజమాన్యాలు, ఏజెన్సీలు చెల్లిస్తున్నాయని ఆయన ఆయన ఆవేద వ్యక్తం చేశారు. వీరికి ఉద్యోగ భద్రత ఈఎస్ఐ పీఎఫ్ ప్రతి 5వ తేదీ లోపు వేతనాల చెల్లింపు వారం తపు, జాతీయ రాష్ట్ర పండుగలు ప్రసూతి లాంటి చట్టబద్ధ సెలవులు అమలు కావడం లేదని ఆయన అన్నారు.కలెక్టర్ జోక్యం చేసుకొని డిఎంహెచ్ఓకు సమస్య పరిష్కారం కోసం ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బండపల్లి వినయ్ పి విజ్ఞాన్, రాజు ,సాంబయ్యలు పాల్గొన్నారు

## దుర్గామాతను దర్శించుకున్న ఎస్సై



**ప్రజాపక్షం/నర్సాపూర్:** మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో మొదటిసారిగా ప్రతిష్టించిన దుర్గ భవాని మాతను ఎస్సై రంజిత్ కుమార్ రెడ్డి సోమవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు సాదరంగా ఆహ్వానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఎస్సై రంజిత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజించాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మల్లికార్జున్ రైస్ మిల్లులో రేషన్ బియ్యం కొనుగోళ్లపై ఆరోపణలు



**ప్రజాపక్షం/పెద్ద శంకరంపేట:** పెద్ద శంకరంపేట మండల కేంద్రంలోని మల్లికార్జున్ రైస్ మి ల్లులో రేషన్ బియ్యాన్ని నిబంధనలకు విరుద్ధంగా కొనుగోలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నా యి. కొనుగోలు చేసిన బియ్యాన్ని రీసైక్లింగ్ చేసి 'గజ రాజు' లేబుల్ తో ప్యాకింగ్ చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నాట్లు స్థానికంగా ప్రచారం జరుగుతోంది. లారీల ద్వారా రోజుకు సుమారు 20 నుంచి 25 క్వింటాళ్ల రేషన్ బియ్యం కొనుగోలు చే స్తున్నట్లు సమాచారం. ఈ వ్యవహారం పై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ జరిపి, ఆరోపణల్లో నిజానిజాలను తేల్చాలని స్థానికులు కోరుతున్నారు.

## కాంగ్రెస్ ఎంపిపై చర్యలు తీసుకోవాలి



**ప్రజాపక్షం/మెదక్:** మణిపూర్‌కు చెందిన కాంగ్రెస్ ఎంపి బిమోల్ అకోయిజమ్‌పై వచ్చిన లైంగిక వేధింపుల ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని మెదక్ జిల్లా బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు పట్లోళ్ల మల్లిక అశోక్ డిమాండ్ చేశారు. సోమవారం మెదక్ శివాజీ చౌక్‌లో మహిళా మోర్చా ఆధ్వర్యంలో నిరసన చేపట్టి, ఎంపీ చిత్రపటాన్ని దహనం చేశారు. ఈ సందర్భంగా మల్లిక మాట్లాడుతూ మహిళల భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని, ఆరోపణలపై నిష్పక్షపాత విచారణ జరగాలని కోరారు. ఈ కార్యక్రమాంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్, మాజీ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, నాయకులు ఈర్ల రంజిత్ రెడ్డి, నాయిని ప్రసాద్, పబ్బా రాజమణి లక్ష్మ ణ్, శైలజ గౌడ్, లావణ్య, సౌజన్య, మమత, రాణి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించాలని డిఇకి వినతి

### పత్రం ఆందజేసిన మాజీ ఎమ్మెల్యే సతీష్‌బాబు.

**ప్రజాపక్షం/హుస్నాబాద్ :** వ్యవసాయం పై ఆధారపడి జీవించే రైతన్నకు 12 గంటల కరంటును ఆందించాలని డిమాండ్ చేస్తు సోమవారం హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రములో కరీంనగర్ రోడ్డులో గల సబ్ స్టేషన్ ముందు ధర్నా నిర్వహించి నిరసన తెలిపి డిఇకి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఓడితెల సతీష్‌బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి 30 నెలలు గడిచిన నేటికి రైతులకు కనీసం 12 గంటల కరంటు ఇవ్వడం లేదని , ప్రభుత్వం విద్యుత్ ఆందించడంలో పూర్తిగా విఫలం చెందారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం రాక ముందు కాంగ్రెస్ పాలనలో ఏలా ఉందో నేడు కాంగ్రెస్ పాలన ఏర్పాడిన ఆనంతరం యాధవిధిగా సాగుతుందని గుర్తు చేశారు. మాయ మాటలతోమ అధికారం చేపట్టి ఎన్నిక ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను ఆమలు చేయడంలో విఫలం చెందిందాన్నారు. ప్రజాపాలన ఆని గొప్పలు చెప్పుకునే ప్రభుత్వం రైతుల ఎదుర్కొంటున్న విద్యత్ సమస్య కనిపించడం లేదాప్రశ్నించారు. ఇప్పటికైన కరంటు కష్టలను తక్షనమే పరిస్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆధ్యక్షుడు భాగ్యరెడ్డి, కార్యదర్శ చిత్తారి శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమీటి చైర్మెన్ తిరుపతిరెడ్డి, పట్టణ మాజీ ఆధ్యక్షుడు ఆన్వర్, మాజీ ఎంపిపి మానస, మాజీ జెడ్పిటీసీ మంగ, కౌన్సిలర్లు గాదెపాక రవిందర్, బొల్లి శ్రీశ్రీను, బొజ్జ హరిబాబు, వాల నవన్, నాయకులు సారయ్య, మల్లికార్జునరెడ్డి, సాంబరాజు, బండి పుష్ప, ఆర్చన, రాజు సంపత్‌తో పాటు కార్యక్తలు పాల్గొన్నారు.

## దేశ ప్రజల కోసం రాహుల్ గాంధీ పోరాటం

### టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి



**ప్రజాపక్షం/ సంగారెడ్డి :** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పోరాటానికి మద్దతుగా టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి సోమవారం సంగారెడ్డి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఐబి గెస్ట్ హౌస్ నుంచి ఓల్డ్ బస్టాండ్ లోని అంబేద్కర్ చైక్ వరకు సాగిన ర్యాలీలో నిర్మలా జగ్గారెడ్డితో పాటుఏ వేలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు. జ్ఞానేశ్ కుమార్ రాజనామ చేయాలి. " మోడీ డౌన్ డౌన్" " రాహుల్ గాంధీ జిందాబాద్" అంటూ ర్యాలీ పోడువునా నినాదాలు చేశారు. అంబేద్కర్ చౌక్‌కు చేరుకున్న అనంతరం ఆయన విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళు లర్పించారు. ఈసందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ మన అదినేత రాహుల్ గాంధీ ఢిల్లీ రోడ్లపై ఉంటే మనం ఇళ్లలో పడుకోవడం కరెక్టేనా అని ప్రశ్నించారు. రాహుల్ గాందీ పోరాటానికి కాంగ్రెస్ కార్యకర్తలతో పాటు దేశ ప్రజలందరూ మద్దతు ఇవ్వాలని పిలుపు నిచ్చారు. దేశంలో ఓటు చోరి జరుగుతుందని బిజెపి ప్రజలను కాలరాస్తోందని ఇదే విషయాన్ని ప్రతి ఒక కాంగ్రెస్ కార్యకర్తమరో పదిమందికి ప్రచారం చేయాలని , జ్ఞానేశ్ కుమార్ రాజీనామ చేసే వరకు రాహుల్ గాంధీ పోరాటం ఆపబోనని ప్రకటించారని తెలిపారు. ఆయన డిమాండ్ నెరవేరే వరకు ఆయన మద్దతుగా సంగారెడ్డిలో నా పోరాటం కొనసాగుతునే ఉంటుందని ప్రకటించారు. బిజెపి దొంగ ఓట్లతో అధికారంలోకి వస్తోందని ఆరోపించారు. తాను ఢీల్లి వెళ్లగలిగినప్పటికి రాహుల్ గాంధీ పోరాటానికి స్థానికంగా సంఘీభావం తెలియజేయాలని ఉద్దేశంతో సంగారెడ్డిలోనే ఉండి ర్యాలీ నిర్వహించినట్లు వివరించారు. ఓట్ల చోరి జరుగుతొందని బీజేపి ప్రభుత్వం ప్రజల హక్కులను కాలరాస్తోందని జగ్గారెడ్డి ఆరోపించారు. ఈ అంశాలను ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కనీసం పది మందికి వివరించి ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరారు. జ్ఞానేశ్ కుమార్‌రాజీనామా చేసే వరకు పోరాటం ఆపబోమని రాహుల్ గాంధీ ప్రకటించారని జగ్గారెడ్డి పేర్కొన్నారు. ఆ డిమాండ్ నెరవేరే వరకు సంగారెడ్డిలోనూ నిరనసలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ రోడ్డుపై పడుకుని నిరసన తెలిపితే మనం కూడా అదే విధంగా ఆయనకు మద్దతుగా నిలివాలని పిలుపు నిచ్చారు. ఆ ర్యాలీలో వేలాది కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు ఎస్సై శంకర్



**ప్రజాపక్షం/ అల్లాదుర్గం :** దేవి శరన్న వరాత్రి ఉత్సవాలు, దసరా పండుగ వేళ ప్రజలందరూ సంబరాల్లో మునిగిపోయి భద్రత విషయంలో నిర్లక్ష్యం వహించవద్దని, పండుగ వేళ అప్రమత్తతే శ్రీరామరక్ష అని అల్లాదుర్గం ఎస్ఐ శంకర్ పిలుపునిచ్చారు. సోమవారం విలేకరుల తో మాట్లాడుతూ, దసరా సెలవుల నేపథ్యంలో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.పండుగ సందర్భంగా చాలా మంది కుటుంబాలతో కలిసి సొంత ఊర్లకు, బంధువుల ఇళ్లకు వెళ్తుంటారు. ఇలా ఇళ్లకు తాళాలు వేసి వెళ్లేటప్పుడు దొంగల పట్ల అప్రమత్తంగా ఉండాలి. ఇంట్లో విలువైన బంగారు ఆభరణాలు, భారీ నగదును ఉంచవద్దు. వాటిని బ్యాంక్ లాకర్లలో భద్రపరచడం ఉత్తమం. ఇంటికి తాళం వేసి వెళ్లేటప్పుడు నమ్మకమైన పొరుగువారికి, గ్రామ పోలీసుకు సమాచారం ఇవ్వాలి. రాత్రి వేళ ఇంటి ఆవరణలో లైటు వేసి ఉంచాలి. తాళం వేసిన ఇళ్లే దొంగలకు టార్గెట్ అవుతాయని ఆయన హెచ్చరించారు. దసరా సెలవుల్లో యువత మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగంగా బైకులు నడపడం, ట్రిపుల్ రైడింగ్, బైక్ రేసింగ్‌లు చేయవద్దని హెచ్చరించారు. ప్రజలందరూ పోలీసులకు సహకరించి పండుగను ప్రశాంతంగా, సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## ఎల్‌నినో ప్రభావంతో రబీలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట గ్రామ పంచాయతీ కార్యాలయం లో రాబోయే రబీ సీజన్ పంటల పై ఎల్‌నినో ప్రభావం, తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చీఫ్ సెక్రటరీ సంజయ్ జాజు వీడియే కాన్ఫరెన్స్ ద్వారా మండలంలోని వివిధ డిపార్ట్మెంట్ అధికారులకు అలాగే రైతులకు పలు సూచనలు చేయడం జరిగింది. దీనిలో భాగంగా ఆరుతడి పంటల సాగు, వరి విస్తీర్ణాన్ని తగ్గించుకోవడం, నీటి ఎద్దడిని తట్టుకొని పంటలవైపు మొగ్గు చూపడం, ఇంకుడు గుంతలు వాటి ప్రయోజనాలు, పొదుపుగా నీటిని వాడుకోవడం లాంటి చర్యలు ద్వారా ఎల్‌నినో ప్రభావమును సమర్ధవంతంగా ఎదుర్కొనవచ్చని తెలియపరిచారు. ఎల్‌నినో ప్రభావాన్ని గణనీయంగా తగ్గించుకోవడానికి ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారిగా జిల్లా గిరిజన సంక్షేమ అధికారి నీలిమ, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఒ ముజాహిద్దీన్, ఎంపిఒ రజినీకాంత్ రెడ్డి, వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి, ఏఈ ఎలక్ట్రిసిటీ, ఏఈ మిషన్ భగీరథ ఏపిఎం, పంచాయతీ సెక్రెటరీలు, జి పి ఓ లు, ఎఇఒలు, ఆయిల్ ఫామ్ ఫీల్డ్ ఆఫీసర్, రైతులు పాల్గొన్నారు.

## బతుకమ్మ పండగకు వచ్చే మహిళలకు ప్రజలకు ఏలాంటి ఆసౌకర్యాలు ఉండకూడదు

### బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ కె హైమవతి.

**ప్రజాపక్షం/హుస్నాబాద్:** తెలంగాణ ప్రజలు గొప్ప పండగయిన బతుకమ్మ పండగకు వచ్చె మహిళలకు ప్రజలకు ఏలాంటి ఆసౌకర్యం కలగకుండ అన్ని శాఖల అధికారుల సమన్వయంతో పని చేయాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె హైమవతి ఆధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ హుస్నాబాద్ పట్టణంలోని ఎల్లమ్మ చెరువు కట్టపై బతుకమ్మ ఏర్పాట్లను ఆమె క్షేత్రస్థాయితో పరిశీలించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ చెరువు కట్ట పరిసరాల్లో పారిశుధ్య నిర్వహణ త్రాగునీరు సరఫరా విద్యత్‌దీపాల ఏర్పటు బతుకమ్మ నిమజ్జన కు ఆవసరమగుసదుపాయాలను కల్పించాలని సంబందిత ఆధికారులను ఆదేశించారు. పండగ సందర్భంగా పట్టణంలోని రద్దిని దృష్టిలో పెట్టుకుని ట్రాఫిక్ నియంత్రణ , పోలీస్‌బందోబస్తుమహిళల భద్రతకు ప్రత్యేక నిఘా పెట్టాలని సూచించారు. అత్యవసరమైన వైద్య సేవలను అందుబాటులో ఉంచాలని వైద్య సిబ్బందికి సూచించారు. బతుకమ్మ వేడుకలను ప్రజలందరు ఆనందోత్సవాలతో జరుపుకునేలా ఆవసరమైన ఏర్పాట్లును పూర్తి చేయాలని ఆధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మీ కొమురయ్య, వైస్ చైర్‌మెన్ చిత్తారి పద్మరవిందర్, తహసీల్దార్ లక్ష్మారెడ్డి, కౌన్సిలర్లు మున్సిపల్ ఆధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞానేశ్వర్ కుమార్ రాజీనామా చేయాలి

### చలో ఢిల్లీలో పాల్గొన్న పూజల హరికృష్ణ

**ప్రజాపక్షం/సిద్ధిపేట అర్బన్:** దేశంలో ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగ వ్యవస్థలను కాపాడుకోవడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో న్యూఢిల్లీ వేదికగా అఖిలపక్ష మహా నిర్వహించారు. భారత ఎన్నికల సంఘం అవలంబిస్తున్న తీరును తీవ్రంగా తప్పుబడుతూ చేపట్టిన ఈ చారిత్రాత్మక చలో ఢిల్లీ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామితో కలిసి సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ పూజల హరికృష్ణపూజల పాల్గొన్నారు . ఈ సందర్భంగా దేశ రాజధానిలో సేవ్ ఓట్ సేవ్ డెమోక్రసీ (ఓటును రక్షించుకుందాం ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం) అనే నినాదం మార్మోగింది. ప్రతి ఒక్కరి ఓటు హక్కు పవిత్రతను కాపాడాల్సిన బాధ్యత నాయకులపై ఉందని చాటిచెప్పారు. దేశంలో నిష్పక్షపాతంగా జరగాల్సిన ఎన్నికల ప్రక్రియను నీరుగారుస్తున్నారనే ఆరోపణలతో చీఫ్ ఎలక్షన్ కమిషనర్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని ఈ ధర్నా వేదికగా డిమాండ్ చేశారు. రాజ్యాంగబద్ధమైన వ్యవస్థలు ఏ ఒక్కరికో కొమ్ముకాకుండా పారదర్శకంగా స్వతంత్రంగా పనిచేయాలని వారు స్పష్టం చేశారు. ఓటర్ల జాబితాల రూపకల్పనలో ఎన్నికల నిర్వహణలో పారదర్శకత లోపిస్తే సహించేది లేదని హెచ్చరించారు.ఈ పోరాటం కేవలం ఢిల్లీకి పరిమితం కాదని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ గళం విప్పాలని పిలుపునిచ్చారు. సిద్ధిపేట నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు ముందుంటారని ఆయన పేర్కొన్నారు.

## ఎల్‌నినోపై నిర్వహించిన అవగాహన సదస్సుకు స్పందన కరవు



**ప్రజాపక్షం/వెల్దుర్తి:** ఎలినినో ప్రభావంపై అధికారులు, నాయకులు రైతులకు అవగాహన కల్పించేందుకే అవగాహన సదస్సు కార్యక్రమం ను ఏర్పాటు చేశారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. వెల్దుర్తి మండలం పరిధిలోని మంగళపర్తి గ్రామపంచాయతీ కార్యాలయంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సుకు కేవలం తహసిల్దార్, పంచాయతీ కార్యదర్శి, వ్యవసాయ శాఖ అధికార్రి, జిపిఒ మాత్రమే హాజరయ్యారు. అవగాహన సదస్సు కార్యక్రమం ఏ సమయంలో నిర్వహిస్తారని అధికారులు రైతులకు సూచించడం లో నిర్లక్ష్యం వహించారని మండిపడుతున్నారు. ఇది ఇలా ఉండగా రైతులకు అవగాహన కల్పించే సదస్సుకు నిర్వహిస్తే కేవలం ఒక్క రైతు మాత్రమే హాజరుకావడం గమన హారం.

## ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కరించాలి

### అదనపు కలెక్టర్లు సంగీత,పాండు



**ప్రజాపక్షం /సంగారెడ్డి :** ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమిస్తూ ప్రజావాణి అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు పాండు, సంగీత అధికారులను ఆదేశించారు. సోమవారం సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 69 అర్జీలు, అందించనట్లు అధికారులు తెలిపారు. డివిజన్ వారిగా సంగారెడ్డి నుంచి 15 , నారాయణ్ ఖేడ్‌నుంచి 2 ,జహీరాబాద్ నుంచి 2, అర్జీలు అందగా కలెక్టరేట్‌లో 50 అర్జీలు, స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిసిఇఒ జానకిరెడ్డి, జిల్లా పశుసంవర్ధక శాఖ అదికారి వసంత్‌కుమారి, హౌసింగ్ పీడి చలపతిరావు, అదనపు డీఆర్డీఓ బాలరాజ్, ఎస్సీ కార్పోరేషన్ ఈడి రామచారి పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్, తుల్జానాయక్, జిల్లా న్యాయసేవాధికార సంస్థ, అడ్వకేట్ ఆర్ గౌతమి, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఈఈ ఎస్‌కె పాషా వివిద శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో ఫిర్యాదులు లేవు కొందరు అధికారులు గైర్హాజరు



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** సిద్దిపేట అర్బన్ మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపిపి కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన ఈ కార్యక్రమానికి 16 మంది అధికారులు హాజరు కాగా 7 డిపార్ట్‌మెంట్ల అధికారులు హాజరుకాలేదు. అయితే ప్రజల నుంచి ఒక్క ఫిర్యాదు కూడా అందలేదు. ప్రజల సమస్యలను స్వీకరించి పరిష్కరించేందుకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎలాంటి వినతులు అందకపోవడంతో ఇతర అంశాలపై నమోదు చేయాల్సిన వివరాలు కూడా లేవని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆర్. మార్టిన్ లూథర్ నివేదికలో పేర్కొన్నారు.

## గాయత్రీ దేవి స్వరూపిణిగా మర్పడగ విజయ దుర్గ

**ప్రజాపక్షం/కొండపాక :** శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కొండపాక మండలం మర్పడగ విజయదుర్గా సమేత సంతాన మల్లికార్జున స్వామి క్షేత్రంలో ప్రత్యేక పూజలు ఘనంగా జరుగుతున్నాయి. క్షేత్ర నిర్వాహకులు డాక్టర్ చెప్పేల హరినాథ్ శర్మ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. రెండవ రోజు సోమవారం గాయత్రీ దేవి స్వరూపిణిగా విజయ దుర్గ భక్తులకు దర్శనమిచ్చింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శనం చేసుకుని పూజలు చేశారు. అనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర నిర్వహణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రూ.20 కోట్లతో సంబరాలు ఎందుకు?

### బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్




**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** సిద్దిపేట అభివృద్ధి పేరుతో మాజీ మంత్రి హరీష్ రావు ఇష్టారీతిన దోచుకు తిన్నారని బిజెపి పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ ఆరోపించారు. సోమవారం సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో పార్టీ నాయకులతో కలిసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఏమి సాధించారని రూ.20 కోట్లు వెచ్చించి సిద్దిపేట జిల్లా దశాబ్ది ఉత్సవాల పేరిట సంబరాలు చేశారని ప్రశ్నించారు. దశాబ్ది ఉత్సవాల పేరుతో రూ.20 కోట్లు ఖర్చు వృధా అన్నారు. అదే డబ్బులు నిరుద్యోగులకు, రైతులకు ఇస్తే ఎంతో మేలు జరిగేదని అన్నారు. కమిషన్ల తీసుకోక కాళేశ్వరం ప్రాజెక్ట్ సరిగా కట్టి ఉంటే నేడు అది కూలేది కాదన్నారు. జిల్లాలో రైతులను ఇబ్బంది పెట్టి భూములు గుంచుకున్న మాజీ కలెక్టర్ వెంకట్రామారెడ్డిని సన్మానించాల్సిన అవసరం ఏమొచ్చిందని నిలదీశారు. రాసిద్దిపేటలో రియల్ ఎస్టేట్ పడిపోవడానికి హరీష్ రావే కారణమని మండిపడ్డారు. సిద్దిపేటలో మున్సిపల్ ఎన్నికలు వస్తున్నందున దశాబ్ది ఉత్సవాల పేరుతో హడావుడి తప్ప చేసింది ఏమీ లేదని దుయ్యబట్టారు. సిద్దిపేటను అభివృద్ధి చేశానని చెప్పుకుంటున్న హరీష్ రావు పదేళ్ల అధికారంలో ఉండి సిద్దిపేట పరిసర ప్రాంతాల్లో ఫ్యాక్టరీలు ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. ఫ్యాక్టరీలు పెడితే ఎంతోమంది నిరుద్యోగులకు ఉపాధి దొరికేదన్నారు. డబుల్ బెడ్ రూమ్‌లు కట్టించామని గొప్పగా చెప్పుకుంటున్న హరీష్ రావు వాటి నాణ్యత గురించి ఎందుకు మాట్లాడడం లేదని నిలదీశారు. ఎంత చెప్పినా ప్రజలు కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలను నమ్మడం లేదన్నారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు తుంగ కనకయ్య, పల్లె వంశీకృష్ణగౌడ్, కొత్తపల్లి వేణుగోపాల్,కానుగొట్టు సంతోష్, జనార్ధన్, మార్కండేయులు, సత్యనారాయణ, కార్తీక్, ప్రణయ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఏడు నెలలుగా అందని స్కావెంజర్ల జీతాలు



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** ఏడు నెలలుగా మండలంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న స్కావెంజర్ల జీతాలు చెల్లించక పోవడంతో వారి కుటుంబ పోషణ జరిగేదేలా అని సిపిఐ రాష్ట్ర నాయకులు బట్టు దయానందారెడ్డి ప్రశ్నించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చాలిచాలని జీతాలతో పాఠశాలల్లో పారిశుద్ధ పనులు చేస్తున్న కార్మికులకు ఏడు నెలలుగా వేతనాలు చెల్లించకుంటే వారి కుటుంబ పోషణ సాగేదేలా అని విమర్శించారు. అన్ని వర్గాల ప్రజలు ముఖ్యంగా జరుపుకునే పండుగలైన బతుకమ్మ, దసరా పండుగలకు కూడ వారికి జీతాలు చెలించకుంటే వారు పండుగలు ఏ విధంగా చేసుకుంటారని ఆయన అధికారుల తీరుపై మండిపడ్డారు. గత నెల క్రితం డెరెక్టర్ స్కూల్ ఎడ్యుకేషన్, రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ సమగ్ర శిక్ష అధికారి జిల్లా కలెక్టర్ ప్రత్యేక ఫండ్ నుంచి స్కావెంజర్ల జీతాలు చెల్లించాలని ఆదేశించిన కలెక్టర్ మాత్రం ఎలాంటి చొరవ చూపలేదని ఆయన ఆరోపించారు. ఇప్పటికైన పాఠశాల స్కావెంజర్ల పెడింగ్ జీతాలు చెల్లించాలని ఆయన డిమాండ్ జేశారు. ఈ సమావేశంలో సిపిఐ గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జీ శివలింగకృష్ణ, గజ్వేల్ పట్టణ కార్యదర్శి, చేనేత సహకార సంఘం అధ్యక్షులు స్వర్గం రాజేశం, హమాలీ సంఘం నాయకులు చింత శ్రీను పాల్గొన్నారు.

## రైతులు ఇబ్బందులు పడుతుంటే సిఎం ,మంత్రులు ఢిల్లీ చక్కర్లు కొడుతున్నారు



**ప్రజాపక్షం/సంగారెడ్డి:** రాష్ట్రంలో రైతులు సాగునీరు ,విద్యుత్ సమస్యలతో ఇబ్బందులు పడుతుంటే వాటిని పరిష్కరించాల్సిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు మాత్రమ ఢిల్లి పర్యటనకు ప్రాధాన్యత ఇస్తున్నారని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతాప్రభాకర్ విమర్శించారు. తెలంగాణ రైతుల కష్టాల కంటే ఢిల్లీ కాంగ్రెస్ పార్టీ ప్రయోజనాలే ప్రభుత్వానికి ముఖ్యమయ్యాయని మండిపడ్డారు. రాష్ట్రంలో తాగునీరు, సాగునీరు, సమస్యలపై దృష్టి సారించాల్సిన ప్రభుత్వం బాధ్యతరాహిత్యంగా వ్యవహస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

రైతులకు నీళ్లు ఇవ్వారు లిక్కర్ కంపెనీలకు మాత్రం సరఫరా చేస్తారా?

రాష్ట్రంలో రైతులు నీటి కోసం ఇబ్బందులు పడుతుంటే బీర్ లిక్కర్ కంపెనీలకు నీటిని సరఫరా చేయడంపై ప్రభుత్వం చూపుతున్న శ్రద్ద రైతులకు సాగునీరు అందించడంలో కనిపించడం లేదని చింతాప్రభాకర్ విమర్శించారు. సింగూరు ప్రాజెక్టులోని నీటిని తాగునీటి అవసరాలకు ప్రాధ్యాతనిస్తూ వినియోగించాల్సి ఉండగా లిక్కర్ కంపెనీలకు నీటిసరఫరా విషయంలో ప్రభుత్వంప్రత్యేక శ్రద్ద చూపుతోందని ఆరోపించారు. లిక్కరు కంపెనీలకు నీటి కొరత రాకూడదని అబ్కారి మంత్రి చెబుతున్నారని మరి రైతులకు నీటి కొరత లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదా అని ప్రశ్నించారు. రైతుల కష్టాలను అర్థం చేసుకుని వారికి భరోసా కల్పించాల్సిన బాధ్యత ముఖ్యమంత్రులపై ఉందని చింత ప్రభాకర్, స్పష్టం చేశారు. తెలంగాణ రైతుల ప్రయోజనాలే ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యత కావాలని రైతులను నిర్లక్ష్యం చేస్తే ప్రజల ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### సిపి రశ్మీపెరుమాళ్




**ప్రజాపక్షం/సిద్దిపేట:** సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సిద్దిపేట పోలీస్ కమిషనర్ రశ్మీ పెరుమాళ్ సూచించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సిద్దిపేట ప్రభుత్వ మెడికల్ కళాశాలలో నిర్వహించిన సైబర్ నేరాల అవగాహన సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనుమానాస్పద ఫోన్ కాల్స్, లింకుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, తెలియని వ్యక్తులకు పిన్, ఓటీపీ వివరాలు వెల్లడించవద్దని సూచించారు. బ్యాంకు ఖాతాలకు బలమైన పాస్‌వర్డ్‌లను ఏర్పాటు చేసుకుని, వాటిని ఎప్పటికప్పుడు మార్చుకోవాలని తెలిపారు. ఏదైనా లింక్ వచ్చినప్పుడు దాని విశ్వసనీయతను నిర్ధారించుకున్న తర్వాతే స్పందించాలని పేర్కొన్నారు. పిల్లలు, యువత మొబైల్ ఫోన్లలో తెలియని లింకులను క్లిక్ చేయకుండా, సురక్షితం కాని ఆన్‌లైన్ గేమింగ్ ప్లాట్‌ఫారమ్‌లకు దూరంగా ఉండేలా తల్లిదండ్రులు పర్యవేక్షించాలని సూచించారు. సైబర్ మోసానికి గురైతే ఏమాత్రం ఆలస్యం చేయకుండా 1930 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయాలని లేదా www.cybercrime.gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

### ఎమ్మెల్యే చింతాప్రభాకర్

**ప్రజాపక్షం/సంగారెడ్డి:** లబ్ధిదారులకు ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ రూ. 13,30,522ల చెక్కులను ఎమ్మెల్యే చింతాప్రభాకర్ పంపిణీ చేశారు. సదాశివపేట మండలానికి చెందిన 28 మంది సదాశివపేట పట్టణానికి చెందిన 22 మంది లబ్ధిదారులకు మొత్తం 50 సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సంగారెడ్డి ఎమ్మెల్యే చింతాప్రభాకర్ అందజేశారు. తన నివాసంలో నిర్వహించిన కార్యక్రమంలో మొత్తం రూ. 13,30,500 విలువైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మండల పట్టణ అధ్యక్షులు పెద్దగొళ్ల అంజనేయులు, చీలమల్లన్న మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సుదీర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతగోపాల్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీధర్‌రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి, వీరేశం, మైనార్టీ అధ్యక్షుడు కామెల్ సర్పంచులు తొంట కిష్టయ్య, నాగరాజ్, తదితరులు పాల్గొన్నారు

## బతుకమ్మ పండుగ వేడుకలు



**ప్రజాపక్షం/పటాన్‌చెరు :** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం ముత్తంగి డివిజన్లో కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో బతుకమ్మ ప ండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ,మహిళా ఉపాధ్యాయులు, రంగు రంగుల పూలతో బతుకమ్మ అలంకరించి భక్తి శ్రద్ధలతో ఉత్సాహాలను జరుపుకున్నారు. పసుపు కుంకుమలతో గౌరమ్మ ను అలంకరించి పూజా కార్యక్రమాలు నిర్వహించగా అనంతరం ఆటపాటలతో బతుకమ్మ ఆడు తూ ఘనంగా వేడుకలు సాగాయి. ఈ సందర్భంలో ప్రదాన ఉపాధ్యాయుడు సిహెచ్ రాజేష్, ఉపాధ్యాయులు విద్యార్థుల సోదరీమణులకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. అంతే కాకుండా నేటి సమాజానికి తెలంగాణ ప్రాముఖ్యత పండుగల విశిష్టత తెలిపే విదంగా బతుకమ్మ అందరూ జరుపుకోవాలని సూచించారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు

### జిల్లా కలెక్టర్ కె. హైమావతి



**ప్రజాపక్షం/సిద్దిపేట :** ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కె. హైమావతి తెలిపారు. సోమవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించి 91 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేసి, సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో జాప్యం జరగకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీ కిరణ్, డీఆర్వో నాగరాజమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి మూడు దరఖాస్తులు ఎంపిడిఒ శ్రీనివాస్

**ప్రజాపక్షం/రేగోడు:** ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజావాణికి ప్రజల నుంచి స్పందన కరువైంది. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి మూడు దరఖాస్తు వచ్చిందని ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు ప్రజావాణికి హాజరు కాని అధికారులపై ఉన్నత అధికారులకు నివేదిక పంపిస్తామని ఎంపీడీవో శ్రీనివాస్ అన్నారు . రేగోడు బ్రహ్మంగారి మఠం సంబంధించిన భూమి భూభారతిలో కనిపించడం లేదని ఫిర్యాదు చేశారు. సిందోల్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో మురికి చెందిన నీరు వెళ్లే కల్వాటును ధ్వంసం చేశారని విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఏఈ నరసింహా గౌడ్ తాసిల్దార్ దత్తారెడ్డి ఆర్ఐ శరణప్ప ఎపిఎం సాయిలు ఏపీవో జగన్ తదితరులు పాల్గొన్నారు

# మొక్కలను తొలగిస్తున్న పాలకవర్గ సభ్యులు



**ప్రజాపక్షం/మనోహరాబాద్:** మనోహరాబాద్ మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ కళ్ళకల్ గ్రామంలో బతుకమ్మ పండుగను పురస్కరించుకుని సోమవారం ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు.గ్రామ సర్పంచ్ మద్దూరి నవ్య నాగరాజు గౌడ్, ఉప సర్పంచ్ వీరబోయిన ప్రవీణ్ కుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టినట్లు వెల్లడించారు. పండుగ వేళ మహిళలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, కళ్ళకల్ చెరువు కట్టపై పేరుకుపోయిన పిచ్చి మొక్కలు, చెత్తాచెదారాన్ని పూర్తిగా తొలగించి చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రం చేశారు. బతుకమ్మ సంబరాలను జరుపుకునేందుకు వచ్చే గ్రామ ప్రజలకు ఆహ్లాదకరమైన, పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించడమే తమ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు కాజా మొయినుద్దీన్, ఇర్ఫాన్, సురేష్ యాదవ్, కృష్ణ, శ్రీశైలం, మల్లేష్ యాదవ్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు ఉత్సాహంగా పాల్గొని శ్రమదానం చేశారు.

# సమాచార హక్కు చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలి

**ప్రజాపక్షం/తొర్రూరు :** సమాచార హక్కు చ్టటం అమలుపై ప్రజలకు అవగాహన కల్పించాలని సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు మహంకాళి రాంచందర్ కోరారు. చట్టం ఏర్పడి 21 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించిన అనంతరం ప్రజలకు సమాచార హక్కు చట్టం ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించాలని కోరుతూ ఎంపీడీఓకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాంచందర్ మాట్లాడుతూ సమాచారం హక్కు చట్టం ప్రజలకు ప్రభుత్వ పాలనలో పారదర్శకతను తెలుసుకునే అవకాశం కల్పిస్తుందన్నారు. చట్టం పూర్తిస్థాయి అవగాహన లేకపోవడంతో పలువురు ప్రజలు దాని ప్రయోజనాలను వినియోగించుకోలేకపోతున్నారని అన్నారు. గ్రామస్థాయిలో అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి సమాచార హక్కు చట్టం కింద సమాచారం ఎలా కోరాలి, దరఖాస్తు ఎక్కడా సమర్పించాలన్న అంశాలను ప్రజలకు వివరించారు. గ్రామ పంచాయతీకి బదిలీపై వచ్చిన నూతన అధికారుల పేర్లు, వారి హోదాలు, అధికారిక ఫోన్ నెంబర్లను పంచాయతీ కార్యాలయ నోటీసు బోర్డుపై ఏర్పాటు చేయాలని అధికారులను కోరినట్లు తెలిపారు.

# గామ పంచాయితీ సిబ్బంది బట్టల పంపిణీ

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని తమ్మడపల్లి జి గ్రామ పంచాయితీలో పనిచేస్తున్న సిబ్బందికి గ్రామ సర్పంచ్ అన్నం స్వప్న బ్రహ్మారెడ్డి ఉచితంగా బట్టల పంపిణి చశారు. ఈ సందర్భంగా ప్రతి సంవత్సరం గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న జీపీ సిబ్బంది దసరా రోజున కొత్త బట్టలు వేసుకోవాలని ఉద్దేశంతో పంపిణి చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా గ్రామంలో గల 10 వార్డు మెంబర్స్, 9 పంచాయితి కమిటీ సభ్యులు మొత్తం 35 మందికి బట్టల పంపిణి చేశారు.

# చత్రపతి శివాజీ విగ్రహా ఏర్పాటుకు శంకుస్థాపన



**ప్రజాఫక్షం /సంగారెడ్డి :** సంగారెడ్డి బైపాస్ రోడ్డులో ఛత్రఫతి శివాజీ విగ్రహా ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి మాట్లాడుతూ శివాజీ మహారాజ్ మత నాయకుడు కాదు ,ప్రజానాయకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ వద్ద ముస్లీంలు ఉన్నాదికారులుగా పని చేశారు. చరిత్రను వక్రీకరించి ఛత్రపతి .శివాజీ రాజకీయ లబ్ది కోసం బీజేపి పార్టీ వాడుకుంటుదని, ఆయనకు కులం ,మతంతో సంబందం లేదని ఆయన రాజ్యంలోని ప్రజలు బాగోగులు రాజ్య భధ్రతే ముఖ్యమని చత్రపతి శివాజీ మహారాజ్ గొప్ప వీరుడు ఆయన గురించి యువత అధ్యయనం చేయాలని కీలక వాఖ్యలు చేసారు. ప్రజల సంక్షేమం ,రాజ్య భద్రతకు ప్రాదాన్యమిచ్చిన గొప్ప ప్రజా నాయకుడుని శివాజీని కొనియాడారు. శివాజీ చరత్రను బీజేపి రాజకీయ లబ్ది కోసం వక్రీకరించి ప్రచారం చేస్తోందని జాగ్గారెడ్డి ఆరోపించారు. శివాజీ పాలనలో హిందువులతో పాటు ముస్లిలు కూడా ఉన్నారని దౌలత్‌ఖాన్ ,ముల్లాహైదర్, వంటి ముస్లిం అధికారులు ఉన్నత స్థాయిలో పనిచేశారని ఆయన తెలిపారు. కుల మతాలకు అతీతంగా తన రాజ్యంలోని ప్రజల బాగోగుల కోసం శివాజీ కృషి చేశారని అన్నారు. గొప్ప వీరుడైన శివాజీ ప్రజల సంక్షేమం పట్ల నిబద్ధదతతో పాలన సాగించారని జగ్గారెడ్డి, పేర్కొన్నారు. ఒక రాజుగా ముస్లిం పాలకులతో యుద్దాలు చేశారే తప్ప ముస్లీం ప్రజలపై దాడులు చేయలేదని ఆయన వ్యాఖ్యానించారు. రాజ్యాల మధ్య జరిగిన యుద్దాలకు మతపరమైన అర్థాలు ఆపాదించడం సరికాదని అన్నారు. యువత శివాజీ మహారాజ్ చరిత్రను అధ్యయనం చేసి ఆయన వీరత్వం ,పాలనా దక్షత, ప్రజల పట్ల నిబద్ధతను తెలుసుకోవాలని జగ్గారెడ్డి పిలుపు నిచ్చారు. స్వార్ధ రాజకీయ ప్రయోజనాల కోసం మహనీయుల చరిత్రను వక్రీకరించడం తగదని ఆయన పేర్కొన్నారు.

# ఎల్‌నినో, కరువు ప్రభావంపై రైతులకు అవగాహన



**ప్రజాపక్షం/శివ్వంపేట :** రాష్ట్రంలో నెలకొన్న ఎల్‌నినో పరిస్థితులు , కరువు ప్రభావంపై రైతులతో ప్రత్యేకసమావేశాన్ని మండలంలోని శివ్వంపేట, గోమారం, కొత్తపేట, దొంతి రైతువేదికలలో మండల వ్యవసాయాధికారిని, మండల స్పెషల్ ఆఫీసర్ అదికారుల ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించారు . రాబోయే రోజుల్లో ఎల్‌నినో ప్రభావం వల్ల ఏర్పడ్డ లోటు వర్షాపాతం, తాగునీరు, సాగునీరు, విద్యుత్ సంబంధిత అంశాలపై, రానున్న రబీ సీజన్‌కు పంటల ప్రణాళికపై చర్చించారు. ఆరుతడి పంటలైన శనగ, నువ్వు, ఆయిల్‌ఫాం, కుసుమ వంటి పంటల సాగుపై రైతులకు సూచన చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కమలాద్రి, ఏఓ మాలతి, ప్రత్యేకాధికారి ప్రతాప్‌సింగ్, ఎంపీఓ తిరుపతిరెడ్డి, ఏఈఓలు, మాజీ వైస్ ఎంపీపీ రమాకాంత్‌రెడ్డి, సర్పంచ్ వెంకటేశ్వర్, లింగనబోయిన రాములు, తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రీ దేవిగా ఏడుపాయల వన దుర్గమ్మ



**ప్రజాపక్షం/పాపన్నపేట:** దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా రెండవ రోజు ఏడుపాయల్లో వన దుర్గ భవాని అమ్మవారిని గులాబీ రంగు వస్త్ర అలంకరణలో బ్రహ్మచారిని (గాయత్రీ దేవి) గా అలంకరించగా సోమవారం దర్శన మిచ్చారు. వేకువ జామున నుండి ఆలయ పూజారులు, శంకర్ శర్మ, పార్థివ శర్మ, మురళీ శర్మ, రాజశేఖర్ శర్మ లు మూల విరాట్ అయిన అమ్మవారికి అభిషేకం అర్చన నిర్వహించి గులాబీ రంగు వస్త్రాలంకరణలతో గాయత్రి మాతగా అలంకరించి దర్శన భాగ్యం కల్పించారు. అనంతరం గోకుల్ షెడ్ లో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా పురోహితులు రాజేష్ శర్మ, మురళీ శర్మ, సదాశివశర్మలు వేద మంత్రోచ్చారణల మధ్య గణపతి పూజ, అనంతరం అమ్మవారిని బ్రహ్మచారిని మాతగా అలంకరణ చేసి, అఖండ, నక్షత్ర హారతి అందజేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు, భక్తులు అమ్మవారి కుంకుమార్చనలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం దాతల సహాయంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అన్నప్రసాంద సేకరించారు.. వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్, ఆలయ సిబ్బంది, ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వార్డు మెంబర్లను ప్రభుత్వం గుర్తించాలి

## ఎంపిడిఒకు వార్డు మెంబర్ల వినతిపత్రం



**ప్రజాపక్షం/నర్సాపూర్:** వార్డు మెంబర్ల పనితీరును ప్రభుత్వం గుర్తించాలని నర్సాపూర్ మండల వార్డు మెంబర్లు సోమవారం ఎంపీడీవో భారతి, ఎంపీఓ మహమ్మద్ మొజాం హుస్సేన్ లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వార్డు మెంబర్లు మాట్లాడుతూ గ్రామాలలో సర్పంచ్ లతో పాటు వార్డు మెంబర్లు గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని గుర్తు చేశారు. కానీ ప్రభుత్వం వార్డు మెంబర్ల పనితీరును గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి వార్డు మెంబర్ కు నెలకు 3000 గౌరవ భృతి ఇవ్వాలని, ప్రత్యేక హెల్త్ కార్డు ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని, వార్డు మెంబర్ మరణిస్తే కుటుంబానికి 5 లక్షల ఆర్థిక సహాయం అందించాలని, శిలాఫలకాలపై వార్డు మెంబర్ల పేర్లను నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఈ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ మండల ఫోరం అధ్యక్షుడు కృష్ణ, ఉపాధ్యక్షుడు సలాం, జనరల్ సెక్రటరీ శక్రు నాయక్, సోషల్ మీడియా కన్వీనర్ దర్శనం, మండల ఇంచార్జ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఏర్పాటు కెసిఆర్ ఘనతే



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** భూపాలపల్లి జిల్లా ఏర్పాటు కేసీఆర్ ఘనతేనని, జిల్లా అభివృద్ధికి కేసీఆర్ చేసిన కృషి మరువలేనిదని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి అన్నారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం జిల్లా కోర్టు, ఎస్పీ కార్యాలయం, కలెక్టరేట్, మెడికల్ కాలేజీలను సందర్శించి న్యాయవాదులు, అధికారులు, సిబ్బంది, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కేంద్రం ఏర్పాటుతో పరిపాలనా సేవలు ప్రజలకు చేరువయ్యాయని, కలెక్టరేట్, మెడికల్ కాలేజీ, ఆసుపత్రి, విద్యా సదుపాయాల అభివృద్ధితో భూపాలపల్లికి ప్రత్యేక గుర్తింపు లభించిందని గండ్ర పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం జిల్లాలో అభివృద్ధి పనులను వేగవంతం చేసి, మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్ యాదవ్ , మాజీ ఎంపీపీ కళ్లెపు రఘుపతిరావు, కౌన్సిలర్ గండ్ర హరీష్ రెడ్డి, కటకం జనార్ధన్, సెగ్గం సిద్దు, దిలీప్, బీఆర్ఎస్ నాయకులు జక్కం రవికుమార్, పిల్లలమర్రి నారాయణ, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్ కమిటీ రాష్ట్ర కార్యదర్శిగా అనిల్‌కుమార్



**ప్రజాపక్షం/తొర్రూరు :** పట్టణ కేంద్రానికి చెందిన బిజ్జాల అనిల్ కుమార్‌ను ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర పొలిటికల్ కార్యదర్శిగా నియమిస్తూ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మి నారాయణ నియామక పత్రాన్ని అందజేశారు. రాష్ట్ర మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మి నారాయణ చేతుల మీదుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రొద్దుటూరు గౌరీశంకర్ సమక్షంలో నియామక పత్రాన్ని అనిల్‌కుమార్ అందుకున్నారు. ఈ సందర్భంగా అనిల్‌కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతలను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మి నారాయణ, ఉపాధ్యక్షులు గౌరీశంకర్‌తో పాటు జిల్లా బాధ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంఘం అధ్యక్షులు తల్లాడ వెంకటరామారావు, కోశాధికారి సామ రాంమూర్తి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ తొర్రూరు అధ్యక్షులు మచ్చ సురేశ్, కోశాధికారి చిదిరాల శ్రీనివాస్, తాటికొండ సతీశ్, తదితరులు పాల్గొన్నారు.

# నిజం తెలుసుకొని వార్తను ప్రచురించండి

**ప్రజాపక్షం/ఆత్మకూరు :** డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని కోరుతూ పత్రికల్లో వచ్చిన వార్తపై ధర్మ సమాజ్ పార్టీ (డీఎస్పీ) ఆత్మకూరు మండల, శాఖ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది.శుక్రవారం రోజున రామకృష్ణకు ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వాలి అనే శీర్షికతో వచ్చిన వార్తలో తమ పేరును ప్రస్తావించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు డీఎస్పీ మండల అధ్యక్షుడు బాగాజీ రజినీకాంత్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.తమ పార్టీ సిద్ధాంతాలకు విరుద్ధంగా, తమ ప్రమేయం లేకుండా ఒక కాంగ్రెస్ నాయకుడిని బలపరుస్తున్నట్లు వార్త ప్రచురించారని ఆయన పేర్కొన్నారు. ధర్మ సమాజ్ పార్టీ ఎల్లప్పుడూ బడుగు, బలహీన, అణగారిన వర్గాల సంక్షేమం కోసం పోరాడుతుందని, ఏ ఒక్క పార్టీ నాయకుల వ్యక్తిగత పదవుల కోసం తమ పేరును వాడుకోవడాన్ని ఉపేక్షించబోమని తెలిపారు. భవిష్యత్తులో వాస్తవాలను తెలుసుకొని వార్తలు ప్రచురించాలని పత్రికా యాజమాన్యాన్ని, పత్రికా ప్రతినిధులను కోరారు.

## రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్



**ప్రజాపక్షం/వేలేరు :** వేలేరు మండలంలోని వివిధ రైతు వేదికలలో సోమవారం ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క,తుమ్మల నాగేశ్వర్‌రావు,పొన్నం ప్రభాకర్,రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు హైదరాబాద్ నుండి పలువురు ఉన్నత అధికారులతో కలిసి రైతు నేస్తం కార్యక్రమంలో బాగంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ ఎల్ నినో పరిస్థితుల కారణంగా నీటి లభ్యత తగ్గుతుందని పేర్కొంటూ నీటిని పొదుపుగా వినియోగించడం వలన బిందు సేధ్యంతో పామ్ తోటలు,కూరగాయలు,వంటి స్వల్ప కాటిక పంటలు సాగుచేయాలని జటసిరి కార్యక్రమంలో భాగంగా ఇంకుడు గుంతలు,నీటి కుంటలు,బోర్‌వెల్స్ రీచార్జ్ తదితరు పనులు చేపట్టాలని సూచించారు.కార్యక్రమంలో ఎఒ కవిత,పశువైధ్యాధికారి రాజశేఖర్,ఎపిఎం అనిత తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శించిన కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండలంలోని కొడవటూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ నీల రమేష్ తల్లి మృతిపట్ల మార్కెట్ కమిటి చైర్మన్ కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మసూద్, కొమురవుల్లి దేవస్థాన కమిటీ చైర్మన గంగం నరసింహారెడ్డి, నాయకులు నరేష్, రాములు, హరీష్, జంగిటి విద్యానాథ్, సందీప్, తదితరులున్నారు.

## మీ-సేవా కేంద్రాలపై సమగ్ర విచారణ జరపాలి

**ప్రజాపక్షం/మంగపేట:** మంగపేట మండల కేంద్రంలో నిర్వహిస్తున్న మీ సేవా కేంద్రాలపై సమగ్ర విచారణ జరిపి నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి ఎల్ రవి డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కర్నె లాజర్ ఆధ్వర్యంలో సోమవారం మంగపేట తహసీల్దార్ తోట రవీందర్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవి లాజర్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ సేవలను సులభంగా అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన మీ సేవా కేంద్రాలు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పనిచేయాలని అన్నారు. అయితే మంగపేట మండల కేంద్రంలో కొన్ని మీ సేవా కేంద్రాలు నిర్దేశిత దూర ప్రమాణాలను పాటించకుండా నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయని ఈ అంశంపై అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరపాలని కోరారు.అదేవిధంగా గ్రామాలకు కేటాయించిన కొన్ని మీ సేవా కేంద్రాలను నిబంధనలకు విరుద్ధంగా మండల కేంద్రానికి తరలించి నిర్వహిస్తున్నారనే ఆరోపణలపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. దీనివల్ల గ్రామీణ ప్రాంతాల ప్రజలు ప్రభుత్వ సేవలు పొందేందుకు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతోందని తెలిపారు. ముఖ్యంగా 500 మీటర్ల నుంచి 1 కిలోమీటర్ వరకు దూర నిబంధనలు ఆయా కేంద్రాలకు వర్తిస్తున్నాయా లేదా అనే విషయాన్ని ప్రభుత్వ మార్గదర్శకాల ఆధారంగా నిర్ధారించి, ఉల్లంఘనలు జరిగినట్లు తేలితే తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

### మహిళలపై వేధింపుల ఆరోపణలపై

# కాంగ్రెస్ వైఖరిని ఖండించిన బిజెపి



**ప్రజాపక్షం/ములుగు:** మహిళలపై లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న కాంగ్రెస్ ఎంపీపై పార్టీఅధిష్ఠానం తక్షణమే చర్యలు తీసుకోవాలని బీజేపీ మహిళా మోర్చా నాయకులు డిమాండ్ చేశారు ఈ మేరకు సోమవారం ములుగు జిల్లా కేంద్రంలో బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కొర్ర సుమలత ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ దిష్టిబోమ్మను దహనం చేసేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం మాట్లాడుతూ మహిళలపై లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న కాంగ్రెస్ ఎంపీ డాక్టర్ అంగోంచా బీమల్ అకొజం పై పార్టీ అధిష్ఠానం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు ఈ వ్యవహారంపై రాహుల్ గాంధీ స్పష్టమైన వైఖరి ప్రకటించడంతో పాటు ఆరోపణలపై విచారణ జరిపించి బాధ్యులుగా తేలిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎంపీని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు మహిళలకు న్యాయం జరిగే వరకు బీజేపీ ఆధ్వర్యంలో జిల్లా రాష్ట్ర దేశవ్యాప్తంగా వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలు మహిళలు మహిళా పోలీసుల పట్ల అనుచితంగా ప్రవరిస్తున్నారనే ఆరోపణలను కూడా ఆయన ఖండించారు. ఈ నిరసన కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు జినుకల కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి నగరపు రమేష్ ,కోశాధికారి గంగిశెట్టి రాజ్ కుమార్, సూర్యదేవర విశ్వనాథ్, నాగరాజు, బానోత్ నిర్మల, గోపు రజిత ,ఇరూప స్వరూప, మమత, సంధ్య, సతీష్, బీజేపీ మహిళా మోర్చా నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాసవి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన



**ప్రజాపక్షం/తొర్రూరు :** డివిజన్ కేంద్రంలోని శ్రీవాసవి దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో వాసవి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాన్ని సోమవారం చేపట్టారు. కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు చలువాది సత్యనారాయణ, ఉప్పల నాగేశ్వర్‌రావు, బోనగిరి శంకర్‌ల ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ పూజా కార్యక్రమాలను రాంబాబు శర్మ గణపతి, నవగ్రహ, వాస్తు, పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ దేవస్థానం ఆధ్వర్యంలో చేపట్టే ఈ కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని దాతల అభివృద్ధి కమిటీ బాధ్యుల సహకారంతో చేపడుతున్నామని, భవన నిర్మాణానికి ఆర్యవైశ్యులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు ప్రొద్దుటూరు గౌరీశంకర్, వజినపల్లి అనిల్‌కుమార్, మచ్చ సురేశ్, వనమాల నాగేశ్వర్‌రావు, ఇమ్మడి రాంబాబు, చీదర మహేశ్, నాళ్ల కృష్ణమూర్తి, దారం కుమారస్వామి, చీదర వీరన్న, గోపారపు చంద్రమౌళి, భోనగిరి వెంకన్న, తల్లాడ హీరాధర్, రేగూరి శ్రీనివాస్, మాశెట్టి రమేశ్, అనుపమ, కాలేపల్లి భాస్కరారావు, అన్నపూర్ణ, రాజేశ్వరి, నీలిమ, సంధ్య, రమ, అనసూయ, తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ వేడుకలకు ఆహ్వానించినా పిలువలేదనడం సరికాదు



**ప్రజాపక్షం/తొర్రూరు :** పట్టణ కేంద్రంలో నిర్వహించిన బతుకమ్మ వేడుక సందర్భంగా పై బీఆర్ఎస్ కౌన్సిలర్లను వేదికపైకి ఆహ్వానించినప్పటికీ తమను పిలువలేదనడం సరికాదని తొర్రూరు మన్సిపల్ వైస్ చైర్మన్ సోమ రజినీ రాజశేఖర్ అన్నారు. ఈ సందర్భంగా రజినీ రాజశేఖర్ మాట్లాడుతూ బతుకమ్మ వేడుకల సందర్భంగా వేటా సంస్థపై బీఆర్ఎస్ కౌన్సిలర్లు విమర్శలను మానుకోవాలన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఉషా దయాకర్‌రావు వేదికపై ఎందుకు పాల్గొన్నారని అన్నారు. రాజకీయ ఆరోపణలకంటే ప్రజా సమస్యలకు ప్రాధాన్యతనివ్వాలన్నారు. బతుకమ్మ వంటి తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే పండుగలను రాజకీయ వివాదాలకు వేదికగా మార్చవద్దన్నారు.

## రైతులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎల్ నినో పైన అవగాహన



**ప్రజాపక్షం/హసన్ పర్తి:** రైతులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఎల్ ని నో పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సోమవారం డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎల్‌నినో ప్రభావం వల్ల భారతదేశంలో రుతుపవన వర్షపాతంలో మార్పులు, ఉష్ణోగ్రతల పెరుగుదల, వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని,భారత వాతావరణ శాఖ అంచనాల ప్రకారం 2026లో ఎల్ నినో పరిస్థితులు బలపడే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు సూచించారు.వర్షాలు తక్కువగా కురిస్తే వరి, పత్తి, మొక్కజొన్న,వంటి పంటల సాగు, దిగుబడుల పై ప్రభావం పడవచ్చు. నీటి కొరత కారణంగా పంటలు ఎండిపోయే ప్రమాదం కూడా ఉంటుందని ఆయన అన్నారు.వాతావరణ శాఖ సూచనల ఆధారంగా పంటల సాగు ప్రణాళిక రూపొందించుకోవాలని,నీటి లభ్యతను బట్టి పంటలను ఎంపిక చేసుకోవాలి.తక్కువ నీటితో పండే పప్పుధాన్యాలు, నూనె గింజల పంటల సాగు చేయాలని పొలాల్లో వర్షపు నీటిని నిల్వ చేసుకునే విధంగా నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని, నేలలో తేమను కాపాడేందుకు పంట అవశేషాలతో మల్చింగ్ చేయాలని ఎరువులు, పురుగు మందులను వ్యవసాయ నిపుణుల సూచనల మేరకు ఉపయోగించాలని రైతులకు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం మడిపల్లి గ్రామ రైతు వేదికలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రోహిత్ నేత,మండల స్పెషల్ ఆఫీసర్ బి.మోహన్,సహాయ వ్యవసాయ సంచాలకులు ఆదిరెడ్డి, మండల వ్యవసాయ అధికారి అడ్లూరి అనురాధ, ఎంపిడిఓ సుమనవాణి, మడిపల్లి సర్పంచ్ రంజిత్ కుమార్, జయగిరి గ్రామ సర్పంచ్ తాళ్లపల్లి వెంకటేశ్వర్లు , వ్యవసాయ విస్తరణ అధికారులు సుమన్, సాయి, రైతులు ఈ సదస్సుకు పాల్గొన్నారని మండల వ్యవసాయ శాఖ అధికారి ఏ అనురాధ తెలిపారు.

## పెండింగ్ దరఖాస్తులపై కలెక్టర్ సమీక్ష

**ప్రజాపక్షం/కరీంనగర్:** ప్రజావాణి కార్యక్రమానికి 138 దరఖాస్తులు వచ్చాయి. పెండింగ్ దరఖాస్తులపై జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా శాఖల వారీగా సమీక్షించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం(ఐడిఓసి) సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరై ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. మొత్తంగా 138 దరఖాస్తులు ప్రజల నుండి అందగా వాటి పరిష్కారానికి వివిధ శాఖల అధికారులకు బదిలీ చేశారు. కార్యక్రమానంతరం జిల్లా కలెక్టర్ వివిధ శాఖల వారీగా పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులపై సమీక్షించారు. ముఖ్యంగా పోలీస్, పంచాయతీ, ల్యాండ్ సర్వే, రిజిస్ట్రేషన్, ఎలక్ట్రిసిటీ, కార్పొరేషన్ శాఖల్లో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, డిఆర్ఓ స్వామి, ఆర్‌డిఒ షర్మిల వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఇస్రాజ్ పల్లిలో ఘనంగా ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** ప్రజా పాలనలో భాగంగా ప్రతి ఒక్క అర్హులైన పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ముందుకు సాగుతోందని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు.ఇందులో భాగంగా జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని ఇస్రాజ్ పల్లి గ్రామంలో చిర్ర రాజురసూల దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి విచ్చేసి నూతన గృహంలో అడుగుపెట్టిన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపల్లి గంగన్న,ఇస్రాజ్ పల్లి మాజీ సర్పంచ్ చిర్ర గంగాధర్, మాజీ ఉపసర్పంచ్ కొండ వెంకటేష్ గౌడ్,చిర్ర చంద్రయ్య, మారంపల్లి మల్లయ్యలతో పాటు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## మృగ జీవిని అటవీ శాఖ అధికారులకు అప్పగించిన రైతు రాజన్న

**ప్రజా పక్షం/బీర్‌పూర్ :** జగిత్యాల జిల్లా బీరుపూర్ మండల కేంద్రం శివారులోని అటవీ ప్రాంతంలో నుండి ఎండి తీవ్రత తో నీటి ఎద్దడి కారణంగా అటవీ ప్రాంతిని నీటి దాహం తీర్చుకోవడానికి జనావాసాల్లోకి వచ్చిన ఆ అరుదైన కొండగొర్రేను గ్రామస్తులు సహకారం తో అటవీ శాఖ అధికారులకు క్షేమంగా అందించారు.అటవీ సరిహద్దు ప్రాంతంలోని వ్యవసాయ బావి వద్దకు నీటి కోసం వచ్చిన కొండేగొర్రేను స్థానిక రైతు రాజన్న గమనించి స్థానిక గ్రామ సర్పంచ్ హరిష్ కు సమాచారం ఇవ్వగా తక్షణమే స్పందించి అటవీ శాఖ ఉన్నతాధికారులు విషయం చేరవేయడంతో అధికార యంత్రాంగం వేగంగా కదిలింది. అటవీ క్షేత్రధికారి శ్రీనాథ్ ఆదేశాల మేరకు అటవీ శాఖ సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని వన్యప్రాణి తమ అధీనంలోకి తీసుకొన్నారు. అనంతరం ఆ ముగజీవిని ఆరోగ్య పరిస్థితిని నిర్ధారించునేందుకు దర్మపూరి పశువైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ అధ్వర్యంలో సమగ్ర వైద్య పరీక్షలు నిర్వహించారు.దానిని సురక్షితంగా కరీంనగర్ జింకల సంరక్షణ కేంద్రానికి తరలించి అక్కడి అధికారులకు అప్పగించారు.ఈ రక్షణ చర్యలో స్థానిక సర్పంచ్ హరిష్ తో పాటు అటవీ శాఖ సెక్షన్ అధికారులు చంద్రారెడ్డి,ప్రకాష్,అటవీ శాఖ బీట్ ఆఫీసర్లు ఆనందరావు,నవిన్,రవిందర్,జూనియర్ సహాయకులు ఎం గోపినాథ్ రెడ్డి,బేసిక్ క్యాంపు సిబ్బంది నర్సయ్య,నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

## సద్దుల బతుకమ్మ సౌకర్యాల ఏర్పాట్లు: సర్పంచ్ రేండ్ల శారద

**ప్రజాపక్షం/రామగిరి:** రామగిరి మండ లం కల్వచర్ల గ్రామంలో సద్దుల బతుక మ్మ సంబరాలకు ఏర్పాట్లు కల్వచర్ల గ్రా మపంచాయతీ ఆధ్వర్యంలో రేండ్ల శార ద కుమారస్వామి సద్దుల బతుకమ్మ సౌకర్యాల నిర్వహణ కోసం ముమ్మరంగా ఏర్పాట్లు చేశారు. ఇందులో భాగంగా గ్రామంలోని పెద్దమోరి మూల వాగు వద్ద గల బతుకమ్మ ఘాట్‌ను వే డుకల కోసం సిద్ధం మహిళలు భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఈ సద్దుల బ తుకమ్మ పండుగకు ఎలాంటి ఆటంకాలు కలగకుం డా ఘాట్ పరిసరాలను శుభ్రం చేయిస్తూ, లైటింగ్ ఇతర కనీస వసతులను ఏర్పాటు చే సారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కస్ప.మహేందర్,ఆలయ కమి టీ చైర్మన్ రేండ్ల కుమారస్వామి వార్డు సభ్యులు మల్యాల పద్మ,గోనె రాము స్థానిక గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఇంట్లో గ్యాస్ సిలిండర్ పేలుడు

**ప్రజాపక్షం/రామగిరి:** కమాన్ పూర్ మండల కేంద్రంలోని బాపూజీనగర్‌లో మాజీ వైస్ ఎంపీపీ కొట్టె భూమయ్య నివాసంలో గ్యాస్ సిలిండర్ నుంచి మంటలు చెలరేగి ప్రమాదం చోటుచేసుకుంది. విషయం తెలుసుకున్న మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఘటనాస్థలాన్ని పరిశీలించారు. ప్రమాదానికి సంబంధించిన వివరాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. ప్రమాద ఘటనపై వివరాలు తెలుసుకుని,కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని భరోసా కల్పించారు.

## కాంగ్రెస్ ‘భీష్ముడు’... ఇక లేరూ...!

**ప్రజాపక్షం/అంతర్గాం :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం గోలివాడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కురు వృద్ధుడు, కాంగ్రెస్ పార్టీలో ‘భీష్ముడి’గా అందరూ పిలుచుకునే పెంద్రూ హన్మాన్‌రెడ్డి(78) సోమవారం ఉదయం తన ఇంటిలో ఆనారోగ్యంతో మరణించారు. గత కొంతకాలంగా ఆయన వైద్య చికిత్స పొందుతున్నారు. పార్టీకి, మండల, గోలివాడ ప్రజలకు పెద్ద దిక్కు ఇక లేరని తెలియడంతో అందరిలో విషాదాన్ని నింపింది. హన్మాన్‌రెడ్డి ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడిగా, మేడిపల్లి ‘ప్యాక్స్’ ఛైర్మన్‌గా కొనసాగుతున్నారు. గత 4 దశాబ్ధాలుగా కాంగ్రెస్‌లోనే ఉంటూ గోలివాడ సర్పంచిగా, పార్టీ మండల అధ్యక్షుడిగా పదవులు చేపట్టారు. గోలివాడ సమ్మక్క, సారాలమ్మ జాతర వ్యవస్థాపకుడైన హన్మాన్‌రెడ్డి చాలాసార్లు జాతర కమిటి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి, జాతర ప్రాంగణాన్ని, గ్రామాన్ని అభివృద్ధి చేశారు. జాతర అంటే హన్మాన్‌రెడ్డి.. హన్మాన్‌రెడ్డి అంటే జాతర అనేలా ఆయన కష్టపడ్డారంటూ సమ్మక్క, సారలమ్మ భక్తులు ఆయనను గుర్తు చేసుకుంటూ బాధను వ్యక్తం చేస్తున్నారు.
ఈ వార్తకు ఫోటో ఉంది.

## మొబైల్ రికవరీ...



**ప్రజాపక్షం / చొప్పదండి :** పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను చొప్పదండి పోలీసులు గుర్తించి సెల్ ఫోన్‌ను బాధితునికి అందజేశారు. కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం ఆదేశాల మేరకు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్ ఆచూకీ కనుకొని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై ఎన్.రాజ్ కుమార్ తెలిపారు. సోమవారం పోలీస్ స్టేషన్‌లో బాధితునికి ఆ సెల్‌ఫోన్‌ను అందజేసినట్లు పేర్కొన్నారు.

# ‘ఎల్లంపల్లి’ ఉన్నా..ఎండుతున్న పొలాలు..!



**ప్రజాపక్షం/అంతర్గాం :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం, పాలకుర్తి మండలాల రైతులు సాగునీరు లేక పొలాలు ఎండి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కౌశిక హరి అన్నారు. సోమవారం సాయంత్రం అంతర్గాం మండలంలోని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు సమీపాన బ్రహ్మణపల్లి పంపుహౌస్ వద్ద రైతులతో కలిసి ఆయన నిరసన వ్యక్తం చేశారు. పంపుహౌస్‌కు చెందిన ఉప కేంద్రంలో సాంకేతిక సమస్య ఏర్పడి విద్యుత్తు సరఫరా లేదని, దీనివల్ల అంతర్గాం, పాలకుర్తి మండలాల్లో పంట పొలాలకు సాగు నీరు ఇవ్వడంలేదని అధికారులు చెబుతున్న కారణాలు నమ్మశక్యంగా లేవన్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి హైదరాబాద్‌కు తాగునీరు, ఎన్‌టిపిసికి నీరు సరఫరా చేస్తుండగా స్థానిక రైతాంగానికి సాగునీరు ఎందుకు ఇవ్వడంలేదన్నారు. ఈ సీజన్‌లో ఒక చుక్క నీరు కూడ ఎత్తిపోతల ద్వారా సరఫరా కాలేదన్నారు. రెండు మండలాల్లో సుమారు 18 వేల ఎకరాల పంట పొలాలు ఎండుతున్నాయన్నారు. ఉప కేంద్రంలో సాంకేతిక సమస్యను పరిష్కరించి తక్షణం ఎత్తిపోతలు చేపట్టాలని లేదా బిఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడ్తామన్నారు. ఎల్‌నినో ప్రతికూల పరిస్థితుల కారణంగా ఇప్పటికే రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుందన్నారు. ఎల్‌నినో ప్రభావం, రైతుల ఇబ్బందులను పట్టించుకోనప్పుడూ ఎమ్మెల్యేలుగా కొనసాగే హక్కు లేదని వెంటనే వారు రాజీనామా చేయాలని హరి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కొల్లూరి సతీష్, బండారి ప్రవీణ్‌కుమార్, నాయకులు కాలువ శ్రీనివాస్, చింతకింది సంపత్, గ్యాలంకి ప్రసాద్, మల్లేష్, ప్రశాంత్‌గౌడ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సేవలకు గుర్తింపుగా బతుకమ్మ కానుక



**ప్రజాపక్షం/వేములవాడ :** వేములవాడ గ్రామీణ మండలం నూకాలమర్రి గ్రామంలో గ్రామ సేవకులు, గ్రామపంచాయతీ సిబ్బంది, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు మరియు హెల్పర్లకు బతుకమ్మ పండుగను పురస్కరించుకుని రోమాల ప్రవీణ్ ఆధ్వర్యంలో బతుకమ్మ కానుకగా దుస్తులు, చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రోమాల ప్రవీణ్ మాట్లాడుతూ.. సమాజానికి, గ్రామానికి విశేష సేవలందిస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల సేవలు ఎంతో అభినందనీయమని అన్నారు. ప్రజా సంక్షేమంలో భాగస్వాములవుతున్న వీరందరికీ పండుగ ఈ బతుకమ్మ పండుగ వారి కుటుంబాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ వకుళభరణం శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాలకుర్తి పరశురాములు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సామల్ల రాజు, ఉప సర్పంచ్ పాలకుర్తి శంకరయ్య, మాజీ ఎంపీటీసీ బొడ్డు రాములు, మాజీ సర్పంచ్ పిట్టల వెంకటేష్, మండల ప్రధాన కార్యదర్శి పొట్ల మధు పాల్గొన్నారు.

# నరకప్రాయంగా బండారికుంట రోడ్డు



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** పట్టణంలోని 19వ వార్డు పరిధిలోని బండారికుంట ప్రధాన రహదారి గుండా మితిమీరిన బరువుతో వెళ్తున్న భారీ వాహనాల రాకపోకలను వెంటనే నిలిపివేసి, రోడ్డును పునర్నిర్మించాలని కోరుతూ స్థానిక కాలనీవాసులు సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు వినతిపత్రం సమర్పించారు.భారీ వాహనాల రాకపోకల వల్ల రోడ్డు కింద ఉన్న తాగునీటి సరఫరా పైపులు పగిలి నీరంతా రోడ్లపై కాలువలా ప్రవహిస్తోందని,వాహనాల ప్రకంపనలకు ఇండ్ల గోడలు బీటలు వారి ఎప్పుడు కూలిపోతాయోనని ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని జీవిస్తున్నామని వాపోయారు.సంబంధిత అధికారుల నిర్లక్ష్య వైఖరి నడుమ రోడ్లపైకి వచ్చి వాహనాలను అడ్డుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని,వినతిపత్రం సమర్పించిన వారిలో బొంకూరి నవీన్, సుద్దాల శ్రీకాంత్,కనకం సాయి,సుద్దాల శ్రీధర్, నల్లాల తేజ,బొంకూరి అజయ్, ముల్కల వేణుతో పాటు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ 19వ వార్డు బాధ్యులు మహమ్మద్ షఫీ, గౌస్, నవాబ్, రియాజ్, బొంకూరి భూలక్ష్మీ, మొలకల హారిక,కుక్క మల్లీశ్వరి తదితరులు ఉన్నారు.

# మూఢనమ్మకాల నిర్మూలనకు ప్రత్యేక చట్టం తీసుకురావాలి

**ప్రజాపక్షం /పెగడపల్లి :** శాస్త్ర విజ్ఞానం శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రస్తుత కాలంలోనూ సమాజంలో మూఢనమ్మకాల పేరుతో దాడులు, హత్యలు చోటుచేసుకోవడం అత్యంత బాధాకరమని భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పులేటి నరేష్ ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రంలో మూఢనమ్మకాల పేరిట జరుగుతున్న దారుణాలను అరికట్టేందుకు ప్రభుత్వం తక్షణమే ‘మూఢనమ్మకాల నిర్మూలన చట్టం’ తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు.సోమవారం జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో వరుస దారుణాలు ఆందోళనకరం రాష్ట్రంలోని పేరుతో చోటుచేసుకున్న ఘటనలను నరేష్ .అలాగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో చేతబడి నెపంతో ఓ వృద్ధురాలిని చెట్టుకు కట్టేసి, కాళ్లకు మొలలు కొట్టి హింసించిన ఘటన, మెదక్ జిల్లా మండలం ఎల్లుపేటలో మంత్రాలు, చేతబడి చేస్తున్నారనే అనుమానంతో కన్నతల్లిపై డీజిల్ పోసి నిప్పంటించి చంపిన ఘటనలు సమాజాన్ని కలచివేస్తున్నాయని పేర్కొన్నారు. విద్యాసంస్థల్లోనూ మూఢనమ్మకాలు కలవరపెడుతున్నాయి. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థినులను ‘మైసమ్మ’, ‘దయ్యం’ వంటి పేర్లతో మంత్రాల నెపంతో బెదిరింపులకు గురిచేసినట్లు వచ్చిన ఆరోపణలు ఆందోళన కలిగిస్తున్నాయని నరేష్ అన్నారు.మూఢనమ్మకాల పేరుతో దాడులు, హత్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకునేలా ప్రత్యేక పభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించాలి

### కలెక్టర్ గరిమ అగ్రవాల్



**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల :** ప్రజావాణికి వచ్చే ధరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేశ్ ప్రజల నుంచి ధరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 129 ధరఖాస్తులు రాగా సంబంధిత శాఖల అధికారులకు అందజేసి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ప్రజావాణికి వచ్చే ధరఖాస్తులు నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలన్నారు. సిఅలాగే వేములవాడ ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 1 ధరఖాస్తు రాగా ఆయా శా అధికారులకు అందజేసి పరిష్కరించాలని ఆదేశించారు.

**మండలాల్లో స్వీకరణ**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలోని మండలాల్లోని ఎంపిడివో కార్యాలయాల్లో సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజావాణి ఎంపిడివో లు నిర్వహించి ప్రజల నుంచి వివిధ మండలాల నుంచి 15 ధరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. అన్ని చోట్ల అప్లికేషన్లు ఆన్లైన్ చేస్తారని పేర్కొన్నారు. ఈ ఐడిఓసీ ప్రజావాణిలో జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శిగా ఎడ్ల కమలాకర్

**ప్రజాపక్షం/వేములవాడ టౌన్:** వేములవాడ పట్టణ భారతీయ జనతా పార్టీ నూతన ప్రధాన కార్యదర్శిగా ఎడ్ల కమలాకర్ నియమితులయ్యారు. పార్టీ నాయకత్వం ప్రకటన అనంతరం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నూతన నియామక పత్రాన్ని బిజెపి రాష్ట్ర నాయకుడు ప్రతాప రామకృష్ణ, పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ ల చేతుల మీదుగా ఆయన అందుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ కేవలం పదవుల కోసం కాకుండా సిద్ధాంతాలకు కట్టుబడి జెండా కోసం నిబద్ధతతో పనిచేసే కార్యకర్తల పార్టీ అని స్పష్టం చేశారు. గత 15 సంవత్సరాలుగా పార్టీ అభివృద్ధికి, విజయానికి ఎడ్ల కమలాకర్ ఎంతో అంకితభావంతో సేవలు అందించారని కొనియాడారు. గతంలో ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించిన బోనాల శివ దంపతులు ప్రస్తుతం కౌన్సిలర్‌గా కొనసాగుతుండటంతో, వారి స్థానంలో పార్టీకి నిరంతరం వెన్నుదన్నుగా నిలుస్తున్న కమలాకర్‌ను ఎంపిక చేసినట్లు వెల్లడించారు. రాబోయే రోజుల్లో మున్సిపల్ పరిధిలో పార్టీని మరింత బలోపేతం చేస్తూ, ముందస్తు ప్రణాళికలతో ప్రతి ఎన్నికల్లోనూ విజయం సాధించేలా కమలాకర్ చురుగ్గా వ్యవహరిస్తారనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపిని అధికారంలోకి తీసుకురావడమే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిస్తూ, తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ నూతన పదవికి కమలాకర్ వన్నె తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యాసంగి పంటలపై ఎల్‌నినో ప్రభావం...

**ప్రజాపక్షం/వీర్నపల్లి:** ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణలో నీటి లభ్యత తగ్గే పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో, యాసంగి పంటల సాగుపై రైతులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో యాసంగి పంటలపై ఎల్‌నినో ప్రభావం, రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నిర్వహించిన అవగాహన సదస్సును రైతులు, అధికారుల కోసం ప్రత్యక్ష ప్రసారం (లైవ్ టెలికాస్ట్) ద్వారా ప్రదర్శించారు. రాబోయే రోజుల్లో వర్షాభావ పరిస్థితులు, భూగర్భ జలాల తగ్గుదల ఉండే అవకాశం ఉన్నందున రైతులు ఈ యాసంగిలో వరి పంట సాగుకు దూరంగా ఉండాలని మంత్రి సూచించారు. తక్కువ నీటితో, తక్కువ సమయంలో పండే ఆరుతడి పంటలు, పప్పుధాన్యాలు, నూనెగింజల సాగు చేపట్టాలని రైతులకు స్పష్టం చేశారు. ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సబ్సిడీపై ఆరుతడి పంటల విత్తనాలను అందజేస్తోందని, రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సాగునీటితో పాటు తాగునీటి అవసరాలను కూడా దృష్టిలో ఉంచుకుని అందుబాటులో ఉన్న నీటి వనరులను ఎట్టి పరిస్థితుల్లోనూ వృథా చేయకుండా వాడుకోవాలని తెలిపారు. ఈ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో స్థానిక రైతులు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొని, మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన పెంచుకున్నారు.

## రాజకీయాలకు అతీతంగా బతుకమ్మ ఏర్పాట్లు

**ప్రజాపక్షం/ముత్తారం :** తెలంగాణ సంస్కృతికి ప్రతీకైన సద్దుల బతుకమ్మ వేడుకల కోసం ముత్తారంలోని కాసర్లగడ్డ–గుండ్లకుంట చెరువు మైదానాన్ని సిద్ధం చేశారు. మాజీ ఎంపీపీ,జడ్పీటీసీ నాగినేని జగన్ మోహన్ రావు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, యుద్ధప్రాతిపదికన మొరం పోయించి ఈ మైదానాన్ని చదును చేయించారు.స్థానిక సర్పంచ్ సుదాటి రవీందర్‌రావుతో కలిసి గ్రామ పెద్దలు,అన్ని పక్షాల నాయకులు ఈ పనులను పరిశీలించారు.మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మైదానాన్ని సిద్ధం చేయించినందుకు గ్రామస్తులు నాగినేని జగన్ మోహన్ రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.వేడుకలకు అధిక సంఖ్యలో తరలివచ్చే మహిళల కోసం తాగునీరు,రాత్రివేళ విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, దారికి అడ్డుగా ఉన్న చెట్లను తొలగించాలని అధికారులు కోరారు. పండుగ నిర్వహణకు రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి రావడం అభినందనీయమని పలువురు గ్రామస్తులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ముత్తారం సర్పంచ్ రవీందర్ రావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు బుచ్చం రావు, తాటిపాముల శంకర్,వార్డు సభ్యులు కుక్కల చందు,బిజెపి పార్టీ నాయకులు పెయ్యల కుమార్ తోపాటు వివిధ పార్టీల పాల్గొన్నారు.